


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

ప్రజా ద్రోహి జగన్ పాలనలో జలవనరుల ప్రాజెక్టులు పడకేశాయి. టీడీపీ హయాంలో తాము నీళ్ళు పారించి సిరులు పండిస్తే.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రక్తాన్ని పారిస్తోంది. మనీ మాఫియాగా మారిన వైసీపీ నేతలు ఉత్తరాంధ్రలోనే రూ.40 వేల కోట్లు దోచేశారు. అవినీతితో వైసీపీ నేతల పొట్టలు పెరిగాయే తప్ప ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం**
**జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం:
**2197.1 కి.మీ.**

27-7-2023
జయహో బీసీ సదస్సు

# కోస్తాంధ్రలో పడకేసిన సాగునీటి ప్రాజెక్టులు

**జగన్ అసమర్థతతో నాలుగేళ్లల్లో 4% మాత్రమే పనులు / ప్రజలకు సమాధానం చెప్పాలని చంద్రబాబు డిమాండ్**

- సంపద సృష్టికి నీరు ఎంతో అవసరం
- విజన్ లేని జగన్‌తో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- కోస్తా ప్రాజెక్టులపై తెదేపా ప్రభుత్వం ఖర్చు-రూ.21,422 కోట్లు
- జగన్ రెడ్డి చేసిన వ్యయం కేవలం రూ.4,375 కోట్లు
- పెరుగుతున్న ఆదాయం అప్పులసొమ్ము ఎవరిజేబుల్లోకి ?
- పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని నిర్దిష్ట కాలంలో పూర్తి చేస్తాం
- నీరిచ్చి సిరులు పండించాలనుకున్న తెదేపా
- రాష్ట్రంలో రక్తం పారిస్తున్న జగన్‌రెడ్డి




రాష్ట్రంలో సంపద సృష్టిని పెంచి, పెరిగిన ఆదాయం ద్వారా పేదలకు లబ్ధి చేకూర్చి, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బలమైన పునాదులు వేయాలంటే పుష్కల సాగునీటి లభ్యత ఎంతో అవసరమని,ఈ మేరకు గత తెలుగుదేశం ప్రభుత్వం రేయింబవళ్లు కష్టపడితే.. ఎటువంటి విజన్ (ముందు చూపు)లేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కోస్తాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యంచేసి ప్రజాద్రోహిగా మిగిలిపోయాడని తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తెలిపారు.

తెదేపా కేంద్ర కార్యాలయంలో నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో జగన్‌రెడ్డి అసమర్థతతో సాగునీటి పథకాలు కుదేలైన వైనాన్ని ఆధారాలతో చంద్రబాబు వివరించారు. ఒక అసమర్థ పాలకుడి వలన ఎన్ని అరిష్టాలు కలుగుతాయో ప్రజలకు తెలియజేయాలనే ప్రయత్నంలో ఈ వివరణ మరో భాగమని ఆయన తెలిపారు.

**నదుల అనుసంధానానికి గండి**

ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి మొదలు పెట్టి నెల్లూరు జిల్లా వరకు వివిధ సాగునీటి ప్రాజెక్టులు గతతెదేపా ప్రభుత్వహయాంలో సాధించిన ప్రగతి... జగన్‌రెడ్డి పాలనలో అవి పడకేసిన తీరుని చంద్రబాబు వివరించారు. ఉత్తరాంధ్రలో వంశధార, నాగావళి మరియు ఇతర అనేక నదులున్నప్పటికి వాటి అనుసంధానంతో పుష్కలంగాలభించే నీటి సద్వినియోగం కోసం తాము గతంలో చేపట్టిన బృహత్ ప్రయత్నానికి జగన్‌రెడ్డి గండికొట్టి ప్రజలకు తీరని అన్యాయం చేశాడని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కోస్తా ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న

- మిగతా 4వ పేజీలో...

## అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో
# బీసీ రక్షణ చట్టం తెస్తాం

- దామాషా పద్ధతిన ఉపకులాలకు నిధులు కేటాయిస్తాం
- ఒక్క బటన్ తో బీసీలకు శాశ్వత కులధృవీకరణ పత్రాలు ఇస్తాం
- పాలకుడే 420 అయితే సామాన్యులకు న్యాయం సాధ్యమా?
- సైకోపాలనలో అన్నివర్గాల ప్రజల్లో భయాందోళనలు
- టీడీపీ ఆవిర్భావంతోనే బీసీలకు రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం
- దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్
- బిసిలకు న్యాయం చేసిన, చేయబోయే చరిత్ర కూడా టిడిపిదే
- పేదరికం లేని రాష్ట్రం కోసం కులవృత్తులను ప్రోత్సహిస్తాం
- ఒంగోలు జయహో బీసీ సదస్సులో యువనేత లోకేష్




5,6

రాష్ట్ర విభజన హామీల సాధనలో
## జగన్ బేలతనం వెల్లడి

- తొమ్మిదేండ్ల తరువాత రూ.10వేల కోట్ల రెవెన్యూ లోటు నిధుల విడుదలే ఘనమట!
- పోలవరానికి నిధులు, తెలంగాణ బకాయిలు ఆలస్యమైతే ఏంటట!
- విశాఖ జోన్‌కి కేంద్రం చేసిన అరకొర కేటాయింపులు చాలట!
- కడప ఉక్కు ఫ్యాక్టరీ రాష్ట్రం సొంతంగా నిర్మించాల్సివచ్చినా ముఖ్యమంత్రి విజయమేనట!
- ప్రత్యేక హెూదాతోపాటు పలు ఇతర హామీల సాధనపై భయంకర మౌనం!
- సవరించిన రేట్ల ప్రకారం పోలవరం వ్యయాన్ని కేంద్రం ఆమోదించిందని పచ్చి అబద్ధం!
- అయినా.. జగన్ చిత్తశుద్ధి, కృషితో ఎన్నో సాధించాడంటున్న కపట 'సాక్షి'

7



## బటన్ నొక్కినా డబ్బులు పడని జగన్ సంక్షేమం

సంక్షేమం, అభివృద్ధి మా విధానం: చంద్రబాబు

- సంక్షేమం పేరుతో ప్రజలకు జగన్ మోసం
- బటన్ నొక్కినా అమ్మఒడి డబ్బులు ఎందుకు చేరటంలేదు?
- లబ్ధిదారుల వివరాలను ఎందుకు బహిరంగం చేయరు?
- సంక్షేమంతో కూడిన అభివృద్ధే తెదేపా విధానం
- ప్రజలు ఈ రెండు కోరుకుంటారు

2

## వినుకొండలో తీవ్ర ఉద్రిక్తత

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కవ్వింపు చర్యలు
- టీడీపీ కార్యకర్తలపై రాళ్లు, కర్రలతో వైసీపీ దాడులు
- గాల్లోకి కాల్పులు జరిపిన పోలీసులు

3



## మిస్సైల్ మ్యాన్‌కి వందనం

అబ్దుల్ కలాంకు నివాళులర్పించిన టీడీపీ అధినేత చంద్రబాబు

3

## జమిలి ఎన్నికలు కష్టమే

స్పష్టం చేసిన కేంద్రం

- వివరాలు 15వ పేజీలో...

# మిస్సైల్ మ్యాన్‌కి వందనం

### అబ్దుల్ కలాంకు నివాళులర్పించిన టీడీపీ అధినేత చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): శాస్త్ర సాంకేతిక రంగాల పరిశోధకునిగా, ప్రజా రాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అవుల్ ఫకీర్ జైనలుద్దీన్ అబ్దుల్ కలాం అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం అబ్దుల్ కలాం వర్థంతిని పురస్కరించుకుని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిస్సైల్ మ్యాన్'గా భారతదేశ సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి కలాం అని చంద్రబాబు పేర్కొన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం మనందరికీ స్ఫూర్తిదాయకమని, ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే ఆయన స్వభావం ఎందరికో మార్గనిర్దేశమన్నారు. కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి అని కలాం చెప్పిన మంచి మాట యువతలో ఆత్మవిశ్వాసం నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, మాజీ మంత్రి ఫరూక్, దేవినేని ఉమామహేశ్వరరావు, శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, మాజీ శాసనసభ్యులు కే.ఈ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండలో తీవ్ర ఉద్రిక్తత

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కవ్వింపు చర్యలు
- టీడీపీ కార్యకర్తలపై రాళ్లు, కర్రలతో వైసీపీ దాడులు
- గాల్లోకి కాల్పులు జరిపిన పోలీసులు



వినుకొండ (చైతన్యరథం): పల్నాడు జిల్లా వినుకొండలో గురువారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టీడీపీ కార్యకర్తలపై వైసీపీ కార్యకర్తలు కర్రలు, రాళ్లతో దాడి చేశారు. వైసీపీ, టీడీపీ కార్యకర్తల పరస్పర సవాళ్లతో బస్టాండ్ సెంటర్ వద్ద వాతావరణం వేడెక్కింది. వినుకొండ సీఐ సాంబశివరావు గాలిలోకి కాల్పులు జరపాల్సి వచ్చింది. టీడీపీ నేత జీవీ ఆంజనేయులుపై అక్రమ కేసు ఎత్తేయాలని పార్టీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించగా.. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఎదురుపడి, కారు దిగి టీడీపీ నాయకులను సవాల్ చేస్తూ కవ్వింపు చర్యలకు దిగారు. దీంతో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా టీడీపీ కార్యకర్తలు కూడా నినాదాలు చేశారు. టీడీపీ శ్రేణులను అక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు హెచ్చరించారు. మరోవైపు వైసీపీ కార్యకర్తలు రాళ్లు, కర్రలతో దాడికి పాల్పడగా.. పరిస్థితిని అదుపు చేసేందుకంటూ టీడీపీ కార్యకర్తలపైనే పోలీసులు లాఠీఛార్జి చేశారు. పట్టణ సీఐ సాంబశివరావు గాలిలోకి కాల్పులు కూడా జరిపారు. ఈ ఘటన నేపథ్యాన్ని పరిశీలిస్తే.. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్నారంటూ రెండు రోజుల క్రితం టీడీపీ శ్రేణులు ఆందోళన నిర్వహించాయి. తెలుగు దేశం పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు.. అక్రమ తవ్వకాలు జరిగిన భూముల్లోకి వెళ్లి నిరసన తెలిపారు. కాగా, తన డెయిరీ పరిశ్రమలోకి చొరబడి సామగ్రి ఎత్తుకువెళ్లారని ఆరోపిస్తూ.. టీడీపీ కార్యకర్తలపై ఎమ్మెల్యే తప్పుడు కేసులు పెట్టించగా... జీవీ ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. తప్పుడు కేసులకు భయపడేది లేదని, ఎమ్మెల్యే మట్టి దోపిడీని బయటపెట్టాననే అక్కసుతో తనపై, తన పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే బొల్లా ఆవుల ఫారానికి వెంకుపాలెంలోని సర్వే నెంబర్-1 కొండ పోరంబోకు ప్రభుత్వ భూమి నుంచి వేల ట్రక్కుల మట్టిని తరలించుకు వెళ్లారని మండిపడ్డారు. అక్రమ తవ్వకాలు జరిగిన భూముల్లోకి వెళ్లి నిరసన చేపట్టి, మీడియాకు చూపించామని.. దీనికి సమాధానం చెప్పలేని ఎమ్మెల్యే తప్పుడు కేసులు పెట్టించారని ఆగ్రహించారు. ఈ నేపథ్యంలో తప్పుడు కేసులకు వ్యతిరేకంగా టీడీపీ కార్యకర్తలు గురువారం నిర్వహించిన ప్రదర్శన ఉద్రిక్తంగా మారింది.

### వైసీపీ ప్రజా ప్రతినిధులు

## వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారు

### వినుకొండలో టీడీపీ కార్యకర్తలపై దాడులను ఖండించిన చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. వినుకొండలో తమ పార్టీ నేతలపై పెట్టిన అక్రమ కేసులపై కార్యకర్తలు శాంతియుత నిరసనలు చేపడితే...వైసీపీ నేతలు వారిని రెచ్చగొట్టడమే కాకుండా...దాడులు చేయడాన్ని చంద్రబాబు ఖండించారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే తీరు కారణంగా శాంతి భద్రతల సమస్య వస్తుంటే...నివారించాల్సిన పోలీసులు తిరిగి తెలుగు దేశం కార్యకర్తలపైనే లాఠీచార్జ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. వినుకొండలో నేటి పరిస్థితులు రాష్ట్రంలో శాంతి, భద్రతల దుస్థితికి నిదర్శనం అన్నారు. వైసీపీ చిల్లర వేషాలకు టీడీపీ కార్యకర్తలు భయపడబోరన్నారు. ఖాకీ దుస్తులు వేసుకున్న ఏ స్థాయి పోలీసు అధికారులు అయినా....వాటి విలువ తగ్గకుండా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో వైసీపీ నేతల రౌడీయిజంపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని గురువారం ఒక ప్రకటనలో చంద్రబాబు డిమాండ్ చేశారు.

### వినుకొండలో టీడీపీ కార్యకర్తలపై

## వైసీపీ దాడి అప్రజాస్వామికం

**శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు.. ఏకపక్షంగా వ్యవహరించడం దుర్మార్గం - టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం**



అమరావతి: రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశమే లక్ష్యంగా వైకాపా నాయకులు, శ్రేణులు నిత్యం దాడులు, హత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో టీడీపీ కార్యకర్తలపై వైకాపా శ్రేణులు దాడికి పాల్పడటాన్ని గురువారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 15మంది టీడీపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రోద్బలంతోనే ఈ దాడికి తెగబడ్డారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్న విషయాన్ని గమనించాలి. దాడులకు పాల్పడిన వైకాపా కార్యకర్తలను వదిలేసి టీడీపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం రాక్షస పాలనకు నిదర్శనం. టీడీపీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసేందుకే పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. శాంతి భద్రతలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైంది. తక్షణమే దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి పరిస్థితిని నియంత్రణలోకి తీసుకురావాలన్నారు.



## అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో

# బీసీ రక్షణ చట్టం తెస్తాం





ఒంగోలు: చట్టాలను అమలుచేసే పాలకుడే 420, ఆర్థిక నేరగాడైతే సమాజంలో సామాన్యులకు ఎలా న్యాయం జరుగుతుం దని తెలుగు దేశం పార్టీ యువనేత, యువగళం రథసారధి నారా లోకేష్ ప్రశ్నించారు. ఒంగోలు శివారు రవిప్రియ ఫంక్షన్ హాలు ఎదుట నిర్వహించిన జయహో బీసీ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున బీసీలు తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ యాంకర్ ఉదయభాను సంధానకర్తగా వ్యవహరించారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ... ఎవరికి అన్యాయం జరిగినా గన్ కన్నా ముందొస్తానన్నజగన్ పాలనలో స్టేషన్ కెళ్లి కేసుపెట్టినా దిక్కులేని పరిస్థితి నెలకొనడం బాధాకరం. సైకో పాలనలో సమాజం మొత్తం భయాందోళ నలతో బతుకోంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో బిసిల రక్షణ చట్టాన్ని అమల్లోకి తెస్తాం. అధికార మదంతో బిసిలను వేధించిన కామాంధులను రోడ్లపై వెంటాడి కటకటాల్లో పెడతాం. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావంతోనే బీసీలకు రాజకీయ, ఆర్థిక స్వాతం త్ర్యం లభించింది. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది స్వర్గీయ నందమూరి తారక రామారావు. బిసిలకు దామాషా పద్ధతిన నిధులు కేటాయించి, కార్పొరేషన్లను బలోపేతం చేస్తాం. వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిన ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి, బీసీలకు పనిముట్లు అంద జేస్తాం. విదేశీవిద్య పథకంతో బిసిబిడ్డలకు ఉన్నత విద్యాభ్యాసానికి అవకాశం కల్పిస్తాం. పెద్దఎత్తున పరిశ్రమలు తెచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. కుల ధృవీకరణ పత్రాల కోసం తరచూ ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా సెల్‌ఫోన్ ద్వారా ఒక్క బటన్‌తో బీసీలకు శాశ్వత కులధృవీ కరణ పత్రాలు అందేలా చర్యలు తీసుకుం టాం. పేదరికం లేని రాష్ట్రం కోసం కుల వృత్తులను ప్రోత్సహించి, వారి ఆర్థిక స్వావలంబనకు చేయూతనిస్తాం.

**జయహెూ బిసి సదస్సులో అడిగిన ప్రశ్నలు-యువనేత లోకేష్ సమాధానాలు:**

**యాంకర్:** 167రోజులుగా పాదయాత్ర నిర్విరామంగా చేస్తున్నారు. మీకు అలసట రావడం లేదా? మండుటెండలు, వర్షాలను సైతం లెక్కచేయకుండా 2,200కిలో మీటర్లు ఎలా నడిచారు? ఎందుకు నడుస్తున్నారు?

**లోకేష్:** ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు యువగళం చేపట్టాను. ఈ సుదీర్ఘ పాదయాత్రలో అట్టడుగు స్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా చూడగలిగాను. పాదయాత్రలో ప్రజల స్పందన బాగుంది. కార్యకర్తలు, నాయకులు బ్రహ్మరథం పడుతున్నారు. రేపటికి 2,200కిలోమీటర్ల మైలురాయి దాటబోతున్నాను.ఎన్ని అవాంతరాలు ఎదురైనా నా ప్రయాణం ఆగదు. ఇచ్ఛాపురం చేరుకునేవరకు విశ్రమించేది లేదు.

**యాంకర్:** జయహెూ బీసీ ఎందుకు పెట్టారు?

**లోకేష్:** బీసీల పట్ల మా చిత్తశుద్ధిని గతంలో అనేక కార్యక్రమాల ద్వారా మేం చేసి చూపించాం. ఎన్టీఆర్ సీఎం అయ్యాక పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేశారు. బీసీలను మంత్రులు, ఎంపీలు, స్పీకర్లను చేశారు.24శాతం స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్ బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తే చంద్రబాబు దీన్ని 34శాతానికి పెంచారు.బీసీ సబ్ ప్లాన్ పెట్టి, నిధులు కేటాయించి కేవలం బీసీలకే చంద్రబాబు ఖర్చు పెట్టారు. పాదయాత్రలో బీసీల సమస్యలను ప్రతి ఒక్కటీ తెలుసుకుంటున్నాను. మరిన్ని సమస్యలు తెలుసుకునేందుకు జయహెూ బీసీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం.

**విజయగౌరి యాదవ్, నంద్యాల:** టీడీపీ పాలనలో బీసీ విద్యార్థులకు విదేశీవిద్య పథకాన్ని ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం దీన్ని రద్దు చేసింది. బీసీలు విదేశాల్లో చదువుకు నోచుకోలేక అట్టడుగు స్థాయికి పడిపోతున్నాం. మీరు అధికారంలోకి వస్తే విదేశీవిద్య పథకాన్ని తెస్తారా?

**లోకేష్:** బీసీలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన చరిత్ర మాదే..రానున్న కాలంలో మరిన్ని చేసి చరిత్ర సృష్టించేది మేమే. టీడీపీ పాలనలో బడుగు, బలహీన వర్గాలను విదేశాలకు పంపాలని సంకల్పించింది తెలుగుదేశం పార్టీ. దీనిలో భాగం గానే చంద్రబాబు విదేశీ విద్య పథకాన్ని తెచ్చి అమలు చేశారు. అనేక మంది ఈ పథకంలో భాగంగా విదేశాలకు వెళ్లి చదు వుకుని స్థిరపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసి బడుగు, బలహీన వర్గా లకు ద్రోహం చేశారు.టీడీపీ పాలనలో విదేశీ విద్యకు వెళ్లిన వారికి ఫీజు రీయిం బర్స్ మెంట్ ఇచ్చారు. ప్రభుత్వం మారిన తర్వాత విదేశాల్లో ఉన్న వారికి వైసీపీ ప్రభు త్వం ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక విదేశీ విద్య పథకాన్ని కొనసాగిస్తాం. అవసరమైన ఏర్పాట్లు మేం చేస్తాం.

**షేక్ అజీమున్, ఒంగోలు:** బీసీ మహిళలపై వైసీపీ ప్రభుత్వం అనేక అరాచకాలకు పాల్పడుతోంది. మాకు ఎస్సీ, ఎస్టీ తరహా చట్టం తెస్తారా? మాకు రక్షణ కల్పిస్తారా? ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వం నాపై అక్రమంగా 14 కేసులు పెట్టారు.

**లోకేష్:** వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకం గా మాట్లాడిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారు. నాపై ఎస్సీ, ఎస్టీ, హత్యా యత్నం కేసులు పెట్టారు. బీసీలకు రక్షణ చట్టాన్ని మేం అధికారంలోకి వచ్చిన మొదటి సంత్సరంలోనే తెస్తాం. న్యాయ పోరాటానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించే అంశాన్ని ఈ చట్టంలో భాగంగా రూపొందిస్తాం.

**హేమశ్రీ, అమర్నాథ్ గౌడ్ అక్క, రేపల్లె, బాపట్ల జిల్లా:** నన్నుపదాదిన్నర నుండి వైసీపీ కార్యకర్తలు ఏడిపిస్తున్నారు. నా తమ్ముడు ప్రశ్నించినందుకు పెట్రోల్ పోసి తగులబెట్టేశారు. ఆత్మహత్య చేసుకున్నాడని సృష్టించారు. కేసు కూడా సరిగా నమోదు చేయలేదు. టీడీపీ నాయకులు పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బీసీలు ఏమీ చేయలేరు, ప్రశ్నించలేరని తక్కువ అంచనా వేస్తున్నారు. కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ నాకు అండగా నిలచింది.

**లోకేష్:** వైసీపీ ప్రభుత్వంలో చట్టాలు అధికారపార్టీ చుట్టాల్లా మారాయి. దీనివల్ల అక్కచెల్లెమ్మలకు అన్యాయం జరుగుతోంది.అక్కని ఏడిపిస్తే స్పందించిన తమ్ముడిని కిరాతకంగా చంపి ఆ కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది వైసీపీ ప్రభుత్వం. వైసీపీ సోషల్ మీడియాలో అమర్నాథ్ గౌడ్ ది ఆత్మహత్య అంటూ ఫేక్ పోస్టులు ప్రచారం చేస్తున్నారు.మీ ఇళ్లల్లో మీ ఆడబిడ్డలకు ఇలాగే జరిగితే ఇలాగే చేస్తారా?అమర్నాథ్ గౌడ్ విలవిల్లాడుతూ చనిపోతే కనీసం ముఖ్యమంత్రికి కనీసం కనికరం కలుగలేదు.వైసీపీ ప్రభుత్వం ఈ కేసులో కఠినంగా వ్యవహరించి ఉంటే మరో చెల్లెమ్మకు అన్యాయం జరగదు. అధికారంలోకి రాకముందు గన్ కంటే ముందు జగన్ వస్తాడని చెప్పి, నేటికీ ఈ చెల్లెమ్మ వద్దకు రాలేదు?మంత్రి జోకర్ జోగి బాధిత కుటుంబం వద్దకు వెళ్లి బేరసారాలు ఆడి అవమానించారు.ఈ బాధిత కుటుంబాన్ని చంద్రబాబు వెళ్లి పరామర్శించారు. నా తల్లి భువనేశ్వరి ఈ చెల్లిని ఎన్టీఆర్ ట్రస్టులో చదివిస్తున్నారు. ఇది బీసీల పట్ల మాకున్న చిత్తశుద్ధి.నాకు చెల్లిలేని లోటు తెలుసు. ఇలాంటి మరో చెల్లికి, అక్కకి జరగకుండా చూసే బాధ్యతను ఈ లోకేష్ తీసుకుంటాడు. 9 నెలలు తర్వాత అమర్నాథ్ గౌడ్ హత్య వెనుక ఎంతటి వాడు ఉన్నాసరే తీసుకొచ్చి జైల్లో పడేస్తాం. వైసీపీ రౌడీ మూకలకు నువ్వు ఎదిగి మీరు వెనుకబడిన వాళ్లు కాదు..మీకు తెలుగుదేశంపార్టీ కుటుంబం అన్ని విధాలా అండగా ఉంటుంది.

**యాంకర్:** కులవృత్తులు టెక్నాలజీతో పోటీపడేలా మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? గాండ్ల సామాజికవర్గ ప్రజలు తయారుచేసే నూనెను ప్రభుత్వం కొనేలా చర్యలు తీసుకుంటారా?

**లోకేష్:** మా మంగళగిరి నియోజకవర్గంలో చేనేతలు ఉన్నారు. వారికి టీడీపీ పాలనలో అనేక సబ్సిడీ పథకాలు ఇచ్చి ఆదుకున్నాం.చేనేతల ఉత్పత్తులను టాటా కంపెనీ కొనుగోలు చేసేలా ఓ వేదిక ఏర్పాటు చేశాం.చేనేతలకు పెట్టుబడి ఖర్చులు తగ్గించి, లాభాలు వచ్చేలా చర్యలు తీసుకున్నాం.మెరుగైన టెక్నాలజీతో కులవృత్తులు అనుసంధానం కావాలి. మార్కెటింగ్ ఏర్పాటు చేయాలి. దీనికి ఓ ప్లాట్ ఫాం ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలి.ముఖ్యంగా కులవృత్తుల వారి పెట్టుబడులు తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. కులవృత్తుల వారికి సబ్సిడీలు ఇచ్చే చర్యలు తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. పేదరికంలేని రాష్ట్రాన్ని నిర్మించడానికి మేం ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

**ఆడియన్స్:** బీసీ చట్టం తీసుకురావాలనే ఆలోచన ఎందుకు వస్తుంది?మీరు అధికారంలోకి వచ్చాక చేయడం సాధ్యమేనా?

**లోకేష్:** చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఆదరణ పథకం ద్వారా వాషింగ్ మెషీన్లు రజకులకు ఇచ్చాం. కానీ ఆ సమయంలో కరెంటు బిల్లు అధికంగా వస్తోందని వాళ్లు మెషీన్లు వాడుకోలేదు. ఈ విషయం మాకు ఆలస్యంగా తెలిసింది.మేం అధికారంలోకి వచ్చాక రజకులకు విద్యుత్ సబ్సిడీలు ఇస్తాం. గాండ్ల సామాజికవర్గానికి కూడా గానుగ మెషీన్లకు విద్యుత్ సబ్సిడీలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం నూనె కొనేలా చర్యలు తీసుకుంటాం.చంద్రబాబు చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తారు. నేను తప్పు చేసినా చంద్రబాబు ఉపేక్షించే పరిస్థితి ఉండదు.మేం అధికారంలోకి వచ్చిన తొలి యేడాదిలోనే బీసీ రక్షణ చట్టం తెస్తాం. అమలు చేసి చూపిస్తాం. పాదయాత్రలో నేను నడుస్తున్నప్పుడు బీసీ లు వచ్చి తమకు జరిగిన అన్యాయాలు, దాడులు, అక్రమ కేసులు పై తమ సమ స్యలను విన్నవిస్తున్నారు. బీసీలకు రక్షణ చట్టాన్ని ఇస్తామని ఇప్పటికే చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా ప్రకటించారు.

**చంద్రశేఖర్, ఒంగోలు:** బీసీలకు క్యాస్ట్ సర్టిఫికెట్లు మాకు పక్కాగా ఎలా ఇస్తారు?నేటికీ జనగణన జరగలేదు. ఎలా సాధ్యం? ఇది సాధ్యమేనా?

**లోకేష్:** బీసీలకు వైసీపీ నాయకులు సర్టిఫికెట్లు ఇవ్వడంలో జాప్యం చేస్తోంది. బీసీలు కానివారికి కూడా సర్టిఫికెట్లు తమ పార్టీ వాళ్లకు ఇస్తున్నారు.ఒక్క బటన్ నొక్కితే బీసీలకు సర్టిఫికెట్లు వచ్చేలా మేం చర్యలు తీసుకుంటాం. అమలు చేసి చూపిస్తాం.2014లో బిసి జనగణనలో అసెంబ్లీలో తీర్మానంచేసి పంపింది టిడిపి ప్రభుత్వం.మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి జనగణన కోసం కేంద్రంతో పోరాడతాం.

- మిగతా వివరాలు 6వ పేజీలో



# అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో
# బీసీ రక్షణ చట్టం తెస్తాం



**యాంకర్:** బీసీలకు సబ్సిడీ రుణాలు ఇప్పించే చర్యలు ఏమైనా చేపడతారా?

**లోకేష్:** టీడీపీ అధికారంలోకి వచ్చాక దామాషా ప్రకారం ఉపకులాల వారీగా నిధులు కేటాయిస్తాం, కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం.కార్పొరేషన్లకు ఇచ్చే నిధులను సంక్షేమ పథకాలకు మళ్లించం. కేవలం సబ్సిడీ రుణాల కోసం మాత్రమే కార్పొరేషన్ నిధులు ఇస్తాం.వైసీపీ పాలనలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పేషీ ఉద్యోగులకు 6నెలలు పాటు జీతాలు రాక పేషీకి తాళం వేసిన దుస్థితి ఉంది.వైసీపీ పెట్టిన కార్పొరేషన్ డైరెక్టర్లకు, చైర్మన్లకు జీతాలు ఇచ్చే పరిస్థితులు లేవు.గత నాలుగేళ్లలో బీసీ కార్పొరేషన్, ఉపకులాల కార్పొరేషన్ ద్వారా ఒక్క లోన్ కూడా రాలేదు. కనీసం ఇస్త్రీ పెట్టె కూడా ఇవ్వలేదు.

**కొదారి నాగేశ్వర యాదవ్, ఒంగోలు:** ఎన్టీఆర్ బీసీల కోసం పార్టీ స్థాపించారు. బీసీలు ఎన్టీఆర్ వెన్నంటి ఉన్నారు. బీసీలకు ఎన్టీఆర్ అనేక మంత్రి పదవులు ఇచ్చి గౌరవించారు. చంద్రబాబు పాలనలోనూ బీసీలకు మంత్రి పదవుల్లో అధికా ప్రాధాన్యతను ఇచ్చారు. 2024లో అధికారంలోకి వచ్చాక వారసత్వ నాయకులను కాకుండా కష్టపడే నాయకులను గుర్తిస్తారా?

**లోకేష్:** సాధికార సమితి ద్వారా ఉపకులాల వారీగా సంఘాలు ఏర్పాటు చేశాం.బీసీల్లోని చిన్న చిన్న కులాలకు చెందిన నాయకులను పైకి తీసుకు రావడమే మా లక్ష్యం. పార్టీకి బాగా కష్టపడుతూ, ప్రజల మధ్య ఉన్నవారికి పెద్దపీట వేసే బాధ్యతను టీడీపీ తీసుకుంటుంది.సీనియర్, జూనియర్లను సమానంగా గౌరవిస్తా, పనిచేసేవారిని ప్రోత్సహిస్తా. రాష్ట్రం నేడు గాడితప్పంది. దాన్ని గాడిలో పెట్టేదానికి కష్టపడిన వారికి ప్రాధాన్యతనిచ్చే బాధ్యతను నేను వ్యక్తిగతంగా తీసుకుంటాను.

**రామాంజనేయులు, చంద్రయ్య కొడుకు, మాచర్ల:** నా తండ్రి గొంతుపై కత్తిపెట్టి జై జగన్ అనాలని వైసీపీ వాళ్లు బలవంతం చేశారు. నా తండ్రి జై చంద్రబాబు అన్నాడని గొంతుకోసి రోడ్డుపై ప్రాణాలు విడిచాడు. మాకుటుంబానికి తెలుగు దేశంపార్టీ ఓ పెద్దదిక్కులా నిలబ డింది. నన్ను, నా చెల్లిని చదివిస్తున్నారు. నా తండ్రికి జరిగిన అన్యాయం మరో కుటుంబానికి జరగకూడదు.

**లోకేష్:** తోట చంద్రయ్య పార్టీకోసం ప్రాణాలను పణంగా పెట్టాడు.జగన్ కులం డబ్బు... జగన్ మతం డబ్బు.సామాన్యుల ఆత్మాభిమానాన్ని జగన్మోహన్ రెడ్డి డబ్బుతో కొనలేడనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. తోట చంద్రయ్య ఏం తప్పు చేశాడు? నమ్ముకున్న పార్టీ కోసం చిత్తశుద్ధితో నిలబడడమే తప్పా?వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను కులాలు, మతాలుగా విభజించి పాలిస్తోంది.. వేధిస్తోంది.. చంపుతోంది.. అక్రమ కేసులు పెట్టి వేధిస్తోంది. రాష్ట్ర ప్రజలంతా కులాలు, మతాలకు అతీతంగా ఏకమవ్వాలి. దుర్మార్గపు ప్రభుత్వానికి ధీటైన సమాధానం చెప్పాలని కోరుతున్నా. వైసీపీ అరాచకాలపై 5కోట్ల ఆంధ్రుల్లో చైతన్యం రావాలి. అందుకే నేను పాదయాత్ర చేస్తున్నాను. సైకో పోవాలి... సైకిల్ రావాలి... అనేది రాష్ట్రం నినాదం కావాలి. ఈ నినాదాన్ని రాష్ట్రమంతా అందిపుచ్చుకోవాలని కోరుతున్నా.వైసీపీ పాలనలో రెచ్చిపోయిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తాను.

**బ్రహ్మంగౌడ్, కనిగిరి:** పక్క రాష్ట్రంలో గౌడ కులానికి నీరా ప్రాజెక్టు, మద్యం దుకాణాల్లో 50 శాతం రిజర్వేషన్ ఇస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు తెలంగాణ మాదిరి న్యాయం చేస్తారా?

**లోకేష్:** ఏపీలో ఏరులై పారుతున్న మద్యానికి కేరాఫ్ అడ్రస్ తాడేపల్లి ప్యాలెస్. ఈ ప్యాలెస్ వేదికగా కల్తీ మద్యం తయారవుతోంది. అధికారంలోకి రాకముందు మద్యం నియంత్రణ అని చెప్పి, అధికారంలోకి వచ్చాక కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చాక గౌడ కులస్తులకు నీరా కేఫ్‌లు ఏర్పాటు చేస్తాం. మద్యం దుకాణాల్లో బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తాం.

**ఉప్పరలక్ష్మి, బాధిత చిన్నారి తల్లి, గంజళ్లిగ్రామం, కర్నూలుజిల్లా:** నా బిడ్డ నేడు 6వ తరగతి చదువుతోంది. నా కూతురు 5వ తరగతి చదువుతున్న సమయంలో వైసీపీ నాయకుడి భార్య మా ఇంటికి వచ్చి బాత్ రూమ్ కు వెళ్లడానికి తోడుగా రావాలని అడిగి తీసుకెళ్లింది. నా కూతురిని తన భర్తకు అప్పజెప్పి ఆమె వెళ్లిపోయింది. వైసీపీ నాయకుడు మద్యం సేవించి నా కూతురికి నరకం చూపించాడు. కేకలు వినిపించడంతో గ్రామస్తులు వెళ్లి నా కూతురిని వెతికారు. ఆ సమయానికి వైసీపీ నాయకుడు పారిపోయాడు. నా కూతురిని చావుబ్రతుకుల మధ్య ఇంటికి ఇంటికి తీసుకొచ్చారు. నేటికీ నిందితులపై పోలీసులు చర్యలు తీసుకోలేదు. నిందితులు మా కళ్లముందు తిరుగుతూ మమ్మల్ని వెక్కిరిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక నా కూతురికి న్యాయం చేయాలి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**లోకేష్:** చట్టాలను అమలు చేసే నాయకులు సీబీఐ కేసుల్లో నిందితులుగా ఉన్నారు.బాధితుల ఫిర్యాదులు తీసుకోవడానికి కూడా పోలీసులు సహకరించడం లేదు. ప్రభుత్వం సహకరించడం లేదు.ఇదే పరిస్థితి వైసీపీ నాయకుల పిల్లలకు జరిగితే ఇలాగే మౌనంగా ఉంటారా?అత్యాచారానికి గురైన చెల్లెమ్మకు తెలుగుదేశంపార్టీ అండగా నిలబడుతుంది. పాపను మేం చదివిస్తాం. ఈ బాధ్యతను నేను వ్యక్తిగతంగా తీసుకుంటాను.పాపపై దాడికి పాల్పడిన వాళ్లు ఎంతటివాళ్లు అయినా 9నెలల తర్వాత శిక్షించే బాధ్యత నేను తీసుకుంటాను.

**వేముల శివ, మేదపి, యర్రగొండపాలెం:** నేను వడ్డెర సమాజానికి చెందిన వ్యక్తిని. మా కులంలో వలసలు ఎక్కువగా ఉన్నాయి. టెక్నాలజీ పెరిగినా వలసలు తగ్గడం లేదు. మా పిల్లల భవిష్యత్ కు భరోసా ఉండటం లేదు. మమ్మల్ని ఏ విధంగా ఆదుకుంటారు, మా కులం వారికి ఏ విధంగా ప్రోత్సాహం అందిస్తారు.?

**లోకేష్:** ఎన్టీఆర్ వడ్డెర్లలో పేదరికం గుర్తించి మైన్లు కేటాయించారు.1983 నుండి 2019 వరకు వాటిని వడ్డెర్లు అనుభవించారు. కానీ మంత్రి పెద్దిరెడ్డి వచ్చాక వారి మైన్లు లాక్కున్నారు. టీడీపీ వచ్చాక మైన్లు ఇప్పించే బాధ్యత తీసుకుంటాం. పశ్చిమ ప్రకాశం వెనకబడింది. సాగు, తాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. నీరందించే బాధ్యత టీడీపీ తసుకుంటుంది. పశ్చిమ ప్రకాశంపై ప్రత్యేక దృష్టి పెట్టి రాయితీలు కల్పించి ఉద్యోగాలు కల్పిస్తాం.

**అపరాజిత, నందం సుబ్బయ్య భార్య, ప్రొద్దుటూరు:** నా భర్త ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అవినీతిని ప్రశ్నించినందుకు నా భర్తను రెండున్నరేళ్ల క్రితం చంపేశారు. కమీషనర్ రాధ, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి బామ్మర్ది అవినీతి ప్రశ్నించినందుకే చంపారు. ఈ పాలనలో బీసీలకు రక్షణ లేదు. నా భర్త హత్యలో ప్రమేయమున్న వారిని శిక్షించాలని లోకేష్ రెండు రోజులు ప్రొద్దుటూరులోనే ఉన్నారు. హత్యలో ప్రమేయమున్నవారిలో అందరినీ అరెస్టు చేయలేదు. ఎవరో మహిళను ఇబ్బంది పెట్టారని నా భర్తపై తప్పుడు ప్రచారం సృష్టించారు. మా నాన్నను ఎందుకు చంపారని నా బిడ్డలడుగుతున్నారు. మాకు ఇప్పటికీ న్యాయం జరగలేదు.

**లోకేష్:**సీఎం సొంత జిల్లాలోనే బీసీ సోదరున్ని కిరాతకంగా చంపారు. హత్య ఫోటో నాకు వాట్సాప్ లో వచ్చింది. చుట్టూ ఎవరూ లేరు..అపరాజిత తప్ప. ఒక చేనేత వర్గానికి చెందిన వాడు ఏం చేయలేడన్న భావన వాళ్లది. కనీసం కేసు కూడా నమోదు చేయలేదు. టీడీపీ పోరాడిన తర్వాతే పోలీసులు ఫిర్యాదు తీసుకున్నారు. సీఎం సొంత జిల్లాలోనే బీసీలకు ఆ పరిస్థితి ఉంటే ఇక రాష్ట్రంలోని బీసీల పరిస్థితి ఏంటి.? నేను వైసీపీ నేతలనడుగుతున్నా...చంద్రబాబు హయాంలో ఒక్క సారి ఆయన కనుసైగ చేసుండుంటే మీరు రాష్ట్రంలో ఉండేవాళ్లా.? మీ జగన్ పాదయాత్ర చేసేవాడా.? 26 వేల మంది బీసీలపై వైసీపీ వచ్చాక అక్రమంగా కేసులు పెట్టారు. బీసీ ప్రభుత్వమని చంకలు గుద్దుకునే వారు ఏమయ్యారు. జోకర్ జోగి రమేష్ ఎందుకు సమాధానం చెప్పడం లేదు.? జోగి రమేష్ ఇంట్లో హత్య జరిగితే ఇలాగా మాట్లాడతారు. నందం సుబ్బయ్య కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుంది..వారి పిల్లల్ని చదివించే బాధ్యత మా అమ్మ తీసుకుంది. వైసీపీ కార్యకర్తలను రెండు దెబ్బలు కొడితే జగన్ మిమ్మల్ని పరామర్శిస్తారా.?

**రంగయ్య, యర్రగొండపాలెం నియోజకవర్గం:** టీడీపీ వాళ్లమని వెలుగొండ ప్రాజెక్టు ముంపు లిస్టు నుండి మా పేర్లు తొలగించారు. మేము రజకులం. మమ్మల్ని గెజిట్‌లో చేర్చాలి. ఓటు వేయలేదని పరిహారం లిస్టులో నుండి తొలగించారు.

**లోకేష్:** పాలకుల ప్రవర్తనతోనే ఈ సమస్య. ఎన్నికల ముందు అందరికీ న్యాయం చేస్తానన్నాడు. ఇతరులకు పనులు చేయరు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితి లేదు. 4ఏళ్ల 9 నెలలు ప్రజలకు మంచి చేయాలని చంద్రబాబు అనే వారు. టిడిపి అధికారంలోకి వచ్చాక గెజిట్ ఏర్పాటు చేసి సాయం అందిస్తాం. రజకులకు ఎమ్మెల్సీ ఇస్తానని జగన్ ఇవ్వలేదు. టీడీపీ హయాంలో దోబీ ఘాట్లు నిర్మించాం. రాజకీయంగా, ఆర్థికంగా రజకులను పైకి తెస్తాం.

**అదియన్స్:** రాష్ట్రంలో రజకులకు చెరువులు, కుంటలపై హక్కులు కల్పించాలి. ఎన్నో చెరువులు, కుంటలు ఆక్రమించారు. దోభీ చేయాల్సిన పనులు బడా వ్యాపారులు చేస్తున్నారు. ఆసుపత్రుల్లోనూ రజకులు చేయాల్సిన పనులు రజకులకే కేటాయించారు. నాయీ బ్రాహ్మణులకు బోర్డు మెంబర్‌గా కేటాయించారు. మాకు కూడా దేవాలయ బోర్డులో మెంబర్ షిప్ కల్పించాలి. వినుకొండలో ఇద్దరు రజకుల తలలు పగలగొట్టారు.

**లోకేష్:** ఈ ప్రభుత్వం వచ్చాక కొండలు, గుట్టలు, చెరువులు మాయం చేస్తున్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు రజకులకు పనిముట్లు అందించాం. ఈ ప్రభుత్వం వచ్చాక ఆదరణ పథకాన్ని రద్దు చేసింది. ఆదరణ పథకాన్ని మళ్లీ తీసుకొచ్చి మంచి పరికరాలు అందిస్తాం. రజకులకు దోభీఘాట్ల వద్ద హక్కులు కల్పిస్తాం. రజకులను రాజకీయంగా పైకి తెచ్చేది టీడీపీనే. డ్రై క్లీనింగ్ అన్ని గ్రామాల్లో వచ్చాయి. రజక కార్పొరేషన్ ద్వారా డ్రై క్లీనింగ్ మిషన్లు అందచేస్తాం.

**ప్రశ్న:** విశ్వబ్రాహ్మణులకు జగన్ ఎమ్మెల్సీ ఇస్తానని ఇవ్వలేదు. టీడీపీ వచ్చాక మాకుఎమ్మెల్సీ ఇవ్వాలి.

**లోకేష్:** రజకుల మాదిరే విశ్వబ్రాహ్మణులను జగన్ మోసం చేశాడు. టీడీపీ వచ్చాక రాజకీయంగా విశ్వబ్రాహ్మణులను టీడీపీ ప్రోత్సహిస్తుంది.

**రామాంజనేయులు, పర్చూరు:** మత్స్యకారులను మీరు అధికారంలోకివచ్చాక ఏవిధంగా ఆదుకుంటారు?

**లోకేష్:** వైసీపీ వచ్చాక బీసీలపై దాడులు పెరిగాయి. అనేక మంది బీసీలను చంపారు. ఉప కులాల వారీగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లకు నిధులు లేవు. చెరువులపై మత్స్యకారులకు హక్కులు లేకుండా 217 జీవో తెచ్చారు..ఆ జీవోను మేమొచ్చాక రద్దు చేస్తాం. మత్స్యకారులకు బోట్లు, వలలు ఇచ్చాం. కానీ ఈప్రభుత్వంలో ఇవ్వడం లేదు. అందరికీ ఇచ్చే సంక్షేమ కార్యక్రమాలే మీకూ ఇస్తున్నారు. మిమ్మల్ని అడ్డంగా పెట్టుకుని బూతులు తిడుతున్నారు. బీసీ సోదరులకు జోగి రమేష్ ఏం చేశాడు? జగన్ ఏం చేశాడు.? బీసీ బిడ్డల్ని చంపారు..ఎందుకు వారికి అండగా నిలబడలేదు? అమర్నాథ్ గౌడ్ ను చంపితే ఎందుకు జగన్ ఆకుటుంబాన్ని పరామర్శించలేదు. 2019 కు ముందు మాయమాటలు చెప్పి.. ఇప్పుడు తంతున్నాడు. దాడులు చేసిన వారిని, దొంగ కేసులు పెట్టి వేధించినవారిని వదిలిపెట్టను. టీడీపీని బీసీలు ఆదరించాలి. సైకోను ఇంటికి శాశ్వతంగా ఇంటికి పంపితేనే రాష్ట్రంలో బీసి, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు రక్షణ సాధ్యమవుతుంది.





# రాష్ట్ర విభజన హామీల సాధనలో జగన్ బేలతనం వెల్లడి

- తొమ్మిదేండ్ల తరువాత రూ.10వేల కోట్ల రెవెన్యూ లోటు నిధుల విడుదలే ఘనమట!
- పోలవరానికి నిధులు, తెలంగాణ బకాయిలు ఆలస్యమైతే ఏంటట!
- విశాఖ జోన్ కి కేంద్రం చేసిన అరకొర కేటాయింపులు చాలట!
- కడప ఉక్కు ఫ్యాక్టరీ రాష్ట్రం సొంతంగా నిర్మించాల్సివచ్చినా ముఖ్యమంత్రి విజయమేనట!
- ప్రత్యేక హెూదాతోపాటు పలు ఇతర హామీల సాధనపై భయంకర మౌనం!
- సవరించిన రేట్ల ప్రకారం పోలవరం వ్యయాన్ని కేంద్రం ఆమోదించిందని పచ్చి అబద్ధం!
- అయినా.. జగన్ చిత్తశుద్ధి, కృషితో ఎన్నో సాధించాడంటున్న కపట 'సాక్షి'




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనానంతరం ఏర్పడిన నవ్యాంధ్ర పునర్నిర్మాణం కోసం విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పలు హామీల సాధనలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యాడని వార్తలు వచ్చిన నేపథ్యంలో.. కానే కాదు చిత్తశుద్ధితో,నిరంతరకృషితో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆయన పలు విజ యాలు సాధించాడంటూ జగన్ అక్రమ మానస పత్రిక 'సాక్షి' గురువారం సంచికలో ఒక అసత్యాల, అసమర్థ కట్టుకథ వినిపించే ప్రయత్నం చేసింది.అయితే.. ఈ ప్రయత్నంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బేలతనాన్ని తన సొంత పత్రికే వెల్లడించింది.

జగన్ తరపున వకాల్తా పుచ్చుకున్న ఆయన సొంత పత్రిక జగన్ కు మద్దతుగా చెప్పిన విజయాలు..

1. కీలకమైన రెవెన్యూ లోటు నిధులు ఇటీవలి విడుదల
2. పోలవరం ప్రాజెక్టు పట్ల కేంద్రం సానుకూలత.. వేల కోట్ల నిధుల విడుదల.. ఆలస్యంగానైనా నిదులు విడుదల చేస్తున్న కేంద్రం
3. విభజన హామీల్లో ఒక్కటొక్కటిగా చిక్కుముడులు తొలగిస్తున్న ముఖ్యమంత్రి జగన్

కపట 'సాక్షి' వాదనలోని డొల్లతనాన్ని నిశితంగా పరిశీలిస్తే.. విభజన హామీల సాధనలో

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బేలతనం స్పష్టంగా వెల్లడవుతోంది. గత ఎన్నికలకు ముందు కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదాతో సహా విభజన హామీలన్నింటిని సాధిస్తానని జగన్ రెడ్డి చెప్పిన మేరకు రాష్ట్ర ప్రజలు భారీగా వైసీపీ ఎంపీలను లోక్ సభకు పంపినా.. ఏ కోశాన కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన జాడే లేదు. రాష్ట్ర విభజన జరిగిన నేపథ్యంలో ఏర్పడిన రెవెన్యూ లోటు పూడ్చుకునేందుకు చంద్రబాబు ఎంతో కృషి చేస్తే నవ్యాంధ్ర ఏర్పడిన తొమ్మిదేళ్ల తర్వాత కేంద్రం రూ. 10,641 కోట్లు విడుదల చేసేవరకు తానుసాధించింది చెప్పుకునేందుకు జగన్‌కు మరో విశేషమే లేదు. ఇదికూడా అసంపూర్ణ ఫలి తమే. కాగ్ రెవెన్యూ లోటును రూ.16వేల కోట్లు అని చెప్పగా కేంద్రం కేవలం రూ.10,641 కోట్లను మాత్రమే రాష్ట్రానికి ఇచ్చింది. ఈ అరకొర విజయంతో జగన్ రెడ్డి ఎంతో సాధించాడని సాక్షి నమ్మబలక దానికి ప్రయత్నించడం హాస్యాస్పదం కాదా?

## ప్రత్యేక హెూదా

మిగిలిన ప్రధాన విభజన హామీల గురించి చర్చిద్దాం. కేంద్రం మెడలు వంచైనా దీన్ని సాధిస్తానని ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి ప్రగల్భాలు పలకగా ఇప్పుడు అయన అధికారాంతంలోకి వచ్చిన దశలో.. అవకాశం వచ్చిన ప్రతిసారీ ఈ విషయంపై జగన్ కేంద్రాన్ని అభ్యర్థిస్తూనే ఉన్నాడు.. ఇది చాలదా ఆయన చిత్తశుద్ధికి, కృషికి నిదర్శంగా అని ఆయన సొంత పత్రిక వల్లించటం జగన్ బేలతనాన్ని వెల్లడించటం కాదా?

## పోలవరం

ముఖ్యమంత్రి నిరంతర కృషికి ఫలితంగా రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పట్ల కేంద్రం ఎంతో సానుకూలంగా ఉంటోంది అన్న జగన్ పత్రిక దీనికి సమర్థంగా ఎటువంటి స్పష్టమైన ఉదాహరణలు చూపలేదు. పైగా.. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు ఖర్చు నిర్ధారణ కోసం వాడిన పాత రేట్లను పక్కన పెట్టి కొత్త రేట్లను కేంద్రం అంగీకరించిందని నిస్సిగ్గుగా జగన్ తరపున పచ్చి అబద్ధాలు రాసింది. పోలవరం మొదటి దశకు రూ.12,911 కోట్లు ఇవ్వటానికి కేంద్రం అంగీకరించటమే దీనికి నిదర్శనమని నమ్మబూపింది.ఇందు నిమిత్తం జగన్ రెడ్డి రూ.17,144 కోట్లు కేంద్రం నుంచి ఆశించగా.. అందులో రూ.4వేల కోట్లకు పైగా కేంద్రం ఎందుకు కోత పెట్టిందో సాక్షి వివరించే ప్రయత్నం చేయలేదు.

2017-18 రేట్ల ప్రకారం పోలవరం వ్యయాన్ని రూ.55,656.87 కోట్లుగా అంచనా వేసి నిరంతర ప్రయాసతో కేంద్ర ప్రభుత్వంలోని పలుస్థాయిల్లో దీనికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకారం సాధిస్తే... కేవలం అక్రమార్జనకే ఈమేరకు వ్యయాన్ని పెంచారని విమర్శించిన ముఖ్యమంత్రి ఇప్పుడు దానికే కేంద్రం అనుమతి కోసం అభ్యర్థిస్తున్నాడని చెప్పిన సాక్షి జగన్ రెడ్డి అవగాహనా రాహిత్యాన్ని ఎత్తి చూపింది. ఈ పెంచిన వ్యయానికి గత నాలుగేళ్లకు పైగా అధికారంలో ఉన్న జగన్‌రెడ్డి కేంద్రం తుది అనుమతిని సాధించలేని ఆయన బేలతనాన్ని కూడా బట్టబయలు చేసింది. ఇంత జరుగుతున్నా కూడా.. ఆలస్యంగానైనా కేంద్రం పోలవరానికి నిధులు ఇస్తోంది.. అదే పరమార్థం అని జగన్ భావిస్తున్నట్లు ఆయన సొంత పత్రికే రాయటం విశేషంకాదా?

## తెలంగాణ ఇవ్వాల్సిన విద్యుత్ బకాయిలు

2014-17 కాలంలో తెలంగాణకు సరఫరా చేసిన విద్యుత్‌కు ఆ రాష్ట్రం చెల్లించాల్సిన రూ.7,000 కోట్ల బకాయిలపై కూడా సాక్షి వింత వాదన చేస్తూ జగన్‌రెడ్డి వైఫల్యాన్ని మరోసారి ఎత్తిచూపింది. ముఖ్యమంత్రి కృషితో కేంద్రం ఈ బకాయిలను ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాలని ఆదేశించిందని... ఇది జగన్ రెడ్డి ఘనవిజయమని చెప్పే ప్రయత్నం చేసింది. అయితే కేంద్ర ఆదేశాల తరువాత ఈ విషయంలో ఎంత ముందడుగు పడిందో ఎప్పుడు ఈ బకాయిలు వస్తాయో మాత్రం చెప్పే సాహసం చేయలేదు. పైగా.. ఈ బకాయిలు ఎప్పుడో ఒకసారి వస్తాయికదా అంటూ... ఈ మేరకు జగన్ సాధించింది చాలు అంటూ వింత వాదన చేసింది.

## కడప ఉక్కు కర్మాగారం

విభజన హామీల్లో ప్రధానమైన కడప ఉక్కు కర్మాగారం నిర్మాణంలో గత నాలుగేళ్లకు పైగా ఎట్టి ప్రగతి లేకపోయినా.. జగన్‌రెడ్డి రెండుసార్లు దానికి శంఖుస్థాపన చేశాడుకదా.. అదే మహాప్రసాదం.. జగన్ రెడ్డి విజయాలకు అంతకంటే ఏం నిదర్శనం కావాలని అయన సొంత పత్రిక గగ్గోలు పెట్టింది. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే పెట్టాల్సిన ఈ ప్రాజెక్టు పట్ల కేంద్రం మద్దతు పొందలేని ముఖ్యమంత్రి.. రాష్ట్ర ప్రభుత్వమే ఈ ప్రాజెక్టుని చేపట్టటానికి నిర్ణయించుకోవటం కూడా అయన విజయాల లెక్కల్లో నమోదు చేసే వింత ప్రయత్నం చేసింది ఆయన సొంత పత్రిక. ఈ పరిణామం జగన్ బేలతనానికి మరో నిదర్శనం కాదా?

## వైజాగ్ రైల్వే జోన్

మరో ప్రధాన హామీ అయిన వైజాగ్ రైల్వే జోన్ ప్రగతి పట్ల కూడా సాక్షిది అదే డొల్ల వైఖరి. భారీ ఖర్చుతో కూడిన ఈ ప్రాజెక్టుకు ఈఆర్థిక సంవత్సరంలో సాధారణ బడ్జెట్‌లో కేంద్రం చేసిన అరకొర కేటాయింపులు కూడా జగన్ విజయమే అంటున్నది అయన సొంత పత్రిక. ఇంతటి దైన్యస్థితి విభజన హామీల అమలులో జగన్ రెడ్డి వైఫల్యాలకు, వాటిని సమర్థించే ప్రయత్నంలో బట్టబయలైన ఆయన బేలతనానికి అద్దంపడుతోంది.

విభజన హామీల అమలులోపలు చిక్కుముడులను జగన్‌రెడ్డి విప్పాడన్న ఆయన సొంత పత్రిక.. అవేమిటో వివరించకుండా ఆయన వైఫల్యాలకు అద్దం పట్టింది.

సత్యమేవజయతే.

# ఎడాపెడా అప్పులు తెస్తున్న ఏపీ ప్రభుత్వం

- ఆర్థికంగా పలు అక్రమాలు, అవకతవకలు, నిధుల మళ్లింపు
- వేల కోట్ల మేర పేరుకుపోయిన బకాయిలు
- ఉద్యోగుల నిధులనూ వాడేసుకుంటోంది
- కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లిన పురంధేశ్వరి



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిమితికి మించి అప్పులు తెస్తోందని, రాష్ట్రంలో జరుగుతున్న ఆర్థిక అక్రమాలపై దృష్టి సారించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కోరారు. ఈ మేరకు ఢిల్లీలో' గురువారం నిర్మలా సీతారామన్‌ను కలిసిన పురంధేశ్వరి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలతో కూడిన లేఖను అందచేశారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న నిధుల మళ్లింపును కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లాను. ప్రభుత్వం విచక్షణ రహితంగా అప్పులు చేసి, ఆ భారాన్ని రాష్ట్రంపై, ప్రజలపై మోపుతున్న వైనాన్ని ఆమెకు వివరించాను. నిర్మలా సీతారామన్‌ను నేను కలిసిన ఉద్దేశం నెరవేరింది అని పురందేశ్వరి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి లోబడి తీసుకుంటున్న రుణాలకు తోడు, ఇతర మార్గాల్లో నిబంధనలకు విరుద్ధంగా భారీగా రుణాలు తెలుస్తోందన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ అప్పులు రూ. 97,000 కోట్లు కాగా, 2014 - 2019 మధ్య అప్పులు రూ. 3,62,375కు పెరిగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఇప్పటికి అప్పులు రూ.10,77,000 కోట్లకు పెరిగాయన్నారు. ఇక్కడ అభ్యంతరకర అంశం ఏమిటంటే, ఏపీ ప్రభుత్వం రాష్ట్ర ఆస్తులను తనఖా పెట్టడం ద్వారా, ఎలాంటి ఆదాయం లేని కార్పొరేషన్ల ద్వారా, మద్యంపై భవిష్యత్ ఆదాయాన్ని చూపడం ద్వారా రుణాలు తీసుకురావడం అభ్యంతరకరమన్నారు. ఉద్యోగుల హక్కులను హరిస్తూ వాళ్ల జీపీఎఫ్, ప్రావిడెంట్ ఫండ్ నిధులు సైతం వాడుకుంటోందన్నారు. పంచాయతీలకు రావాల్సిన ఆర్థిక సంఘం నిధులను కూడా వాడుకుంటోందన్నారు. కాంట్రాక్టర్లు, సరఫరాదారు లకు భారీ మొత్తంలో బిల్లులు పెండింగ్‌లో పెట్టిందన్నారు.

4 సంవత్సరాల వ్యవధిలో, ప్రస్తుత జగన్‌మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం రూ. 7,14,625 మేర అప్పులు చేసిందన్నారు. ఈ అప్పుల్లో అధిక భాగం కార్పొరేషన్ల పేరిట తెచ్చిన వేనన్నారు. ఆర్బీఐ బాండ్ల ద్వారా రూ.2,39,716 కోట్లు, నాబార్డు రుణాలు రూ.7,992కోట్లు, కంటింజెన్సీ నిధులు రూ.50కోట్లు, కార్పొరేషన్ ద్వారా రూ.98,603 కోట్లు, ప్రభుత్వ ఆస్తుల తనఖా ద్వారా రూ.98,925 కోట్లు, జాతీయ భద్రతా నిధుల నుండి రూ. 8,948 కోట్లు, ఏపీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ద్వారా రూ. 10,000 కోట్లు, ఏపీ మారిటైమ్ బోర్డ్ ద్వారా రూ. 5,000 కోట్లు, మద్యంపై భవిష్యత్తు ఆదాయాన్ని గ్యారంటీగా చూపించి (9.62% వడ్డీతో) రూ. 8,005 కోట్లు అప్పుగా తెచ్చిందన్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను చూస్తే డిస్కమ్‌లకు చెల్లించాల్సిన బకాయిలు రూ. 27,384 కోట్లు, పౌరసరఫరాల శాఖకు బకాయిలు రూ. 35,000 కోట్లు, చిన్న కాంట్రాక్టర్లు, సరఫరాదారులకు చెల్లించాల్సిన బకాయిలు రూ. 71,500 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ. 33,100 ఉన్నాయన్నారు. ఇవి కాకుండా ప్రభుత్వ ఫిక్స్‌డ్ డిపాజిట్ల ఉపసంహరణ ద్వారా రూ. 11,170 కోట్లు

పబ్లిక్ అకౌంట్స్ ఫండ్స్ ద్వారా రూ. 26,850 కోట్లు, గ్రామ పంచాయతీల నిధుల మళ్లింపు ద్వారా రూ. 868 కోట్లు, రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధుల మళ్లింపు ద్వారా రూ. 1,100 కోట్లు, అత్యవసర పరిస్థితుల్లో వ్యయానికి ఉద్దేశించిన నిధులను ఉపయోగించడం ద్వారా రూ. 2,774 కోట్లు, ఎన్‌పీఎస్ నిధులు రూ. 1,338 కోట్లు, జెన్‌కో, ట్రాన్స్‌కో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ నిదులు రూ. 3,600 కోట్లు, ఈఎస్ఐ నిధులు రూ. 155 కోట్లు, ఉద్యోగుల జీపీఎఫ్ నిధులు రూ. 15,000, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నిధులు రూ. 900 కోట్లు ప్రభుత్వం వివిధ అవసరాలకు మళ్లించిందన్నారు. అంతే కాకుండా ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా మరో 5 వేల కోట్ల అప్పు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లుగా తెలిసిందన్నారు. ఈ అంశాలపై సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని పురంధేశ్వరి తన లేఖలో కేంద్ర మంత్రిని కోరారు.



# ఉద్ధృతంగా బుడమేరు..

### కొట్టుకుపోయిన వంతెన

పరిశీలించిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఏపీ మంత్రులపై టీడీపీ నేత దేవినేని ఉమ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం కందులపాడు వద్ద బుడమేరుపై బ్రిడ్జి కొట్టుకుపోయింది. టీడీపీ నేత దేవినేని ఉమ పరిశీలించారు. వైసీపీలో కొంత మంది అసమర్థులు మంత్రులుగా ఉండబట్టే ఈ ప్రాంతానికి ఈ ఖర్మ పట్టిందని మండిపడ్డారు. బుడమేరుపై ఉన్న బ్రిడ్జి కొట్టుకుపోవడంతో.. దాని పక్కనే దశాబ్దాల కాలంగా ఉన్న బ్రిడ్జి ఉనికి ప్రశ్నార్థంగా మారిందన్నారు. ఆ బ్రిడ్జికి ఏ శాఖలు అనుమతులు ఇచ్చాయి.. ఎంత నిధులు మంజూరు చేశారు.. ఎంత నిదులు ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. ఈ నిర్మాణం చేసిన వారిపై కేసులు పెట్టి, వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు అవినీతి దోపీడీలకు సమాధానమే ఈ బ్రిడ్జ్ అని.. దీనికి ఏమని చెప్తారని నిలదీశారు. కమిషన్లకు కక్కుర్తిపడి బుడమేరుపై బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు పోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి కొట్టుకుపోవడంపై.. సీఎం జగన్, సంబంధిత మంత్రి.. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు వెంటనే సమాధానం చెప్పాలని దేవినేని ఉమా డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ శాఖల్లో పోస్టులు భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలి

**- ఉద్యోగుల సమస్యల పరిష్కారంపైనా జోక్యం చేసుకోవాలి -**

**- రాష్ట్ర గవర్నర్‌కు ముగ్గురు టీడీపీ ఎమ్మెల్సీల వినతి -**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవటంతో నిరుద్యోగులు, వివిధ సమస్యలను ప్రభుత్వం పట్టించు కోకపోవటంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని టీడీపీకి చెందిన ముగ్గురు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి వాగ్దానం చేసిన మేరకు జాబ్ క్యాలెండర్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు జోక్యం చేసుకోవాలని ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ గురువారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కోరారు. ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు సంయుక్తంగా రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌ను కలిసి నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యలను విన్నవించారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ వినతి పత్రాన్ని సమర్పించి, పరిష్కారానికి జోక్యం చేసుకోవాల్సిందిగా గవర్నర్‌ను కోరారు. ఆ వినతి పత్రంలో ఎమ్మెల్సీలు పేర్కొన్న అంశాలు.... గత నాలుగున్నరేళ్లుగా ఉపాధ్యాయులు, గ్రూప్-2, జూనియర్ కాలేజీ లెక్చరర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈ), ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) ఉద్యోగాల భర్తీకి ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు. లక్షలాది మంది గ్రాడ్యుయేట్లు నోటిఫికేషన్‌ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పరిమిత ఆర్థిక వనరులతో ఈ పరీక్షలకు సన్నద్ధం కావడానికి తమ జీవితాలను అంకితం చేస్తున్న చాలా మంది పేద ఆశావహులు నోటిఫికేషన్ల జారీలో అసమంజసమైన జాప్యంతో ఇబ్బందులు పడుతున్నారు. సీనియర్ అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వయోపరిమితి దాటిపోయి నిరాశకు లోనవుతున్నారు. యూనివర్సిటీల్లో 70 శాతం వరకు ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆంధ్రా యూనివర్సిటీలోని పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి కొన్ని విభాగాల్లో ఒక్క రెగ్యులర్ టీచర్ కూడా లేకపోవడం విచారకరం. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పీజీ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు సైతం వెనకడుగు వేస్తున్నారు. చాలా విశ్వవిద్యాలయాలలో ఆర్ట్స్, కామర్స్, సైన్స్, ఇంజనీరింగ్ విభాగాల్లో రెగ్యులర్ అధ్యాపకులు లేరు. ఒకవేళ ఉన్నప్పటికీ వారి సంఖ్య చాలా స్వల్పంగానే ఉంటోంది. అంతే కాకుండా ఈ పోస్టులను అర్హులైన అభ్యర్థులతో భర్తీ చేయకపోవడం వల్ల విశ్వవిద్యాలయ స్థాయిలో విద్యా ప్రమాణాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. కాబట్టి, ఈ ఖాళీలను వీలైనంత త్వరగా పారదర్శక రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ద్వారా భర్తీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. నోటిఫికేషన్లు జారీ చేయడంలో, రిక్రూట్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయడంలో దీర్ఘకాలిక జాప్యం కారణంగా ఔత్సాహికులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఉద్యోగ క్యాలెండర్‌ని నిరంతరాయంగా అమలు చేయడం ఒక్కటే పరిష్కారం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారి సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదు. జీపీఎఫ్ రుణాలు, ఎర్న్ లీవ్‌ల ఎన్‌క్యాష్‌మెంట్, మెడికల్ బిల్లుల రీయింబర్స్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు తమ రెగ్యులర్ టీఏ, డీఏ బకాయిలతో పాటు ఈ బిల్లుల క్లియరెన్స్ కోసం చాలా సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. ఇది వారి పనితనంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రబలంగా ఉన్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి, వివిధ శాఖలలో నోటిఫికేషన్‌లు సత్వరం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో గవర్నర్‌ను ఎమ్మెల్సీలు కోరారు.

# వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలు

**- వినుకొండ బాధితుల్ని పరామర్శించిన టీడీపీ నేతలు -**





గుంటూరు (చైతన్యరథం): గురువారం వినుకొండ పట్టణంలో వైసిపి నేతల దాడుల్లో గాయపడిన టీడీపీ కార్యకర్తలను గుంటూరులోని జీజీహెచ్‌లో టీడీపీ నేతలు నక్కా ఆనందబాబు, కన్నా లక్ష్మీనారాయణ, దూళిపాళ్ళ నరేంద్రకుమార్, జీవీ ఆంజనేయులు, నసీర్ అహ్మద్, దేగల ప్రభాకర్, మద్దిరాల మ్యాని, కనపర్తి శ్రీనివాసరావు, బుచ్చి రామ్ ప్రసాద్, దారు నాయక్ తదితరులు పరామర్శించారు. ఆస్పత్రిలో బాధితులకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని నేతలు సూచించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... వినుకొండలో వైసీపీ నేతలు వీధి రౌడీల్లా మరారని, ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడటమే కాకుండా... తిరిగి కేసులు పెడుతూ ఉన్మాదుల్లా రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో జరగబోయే యువగళం పాదయాత్రను అడ్డుకోవడమే లక్ష్యంగా వినుకొండలో బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైసీపీ గూండాలు బరితెగించి ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సైతం వైసీపీ నేతలకు వత్తాసు పలుకుతూ టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. టీడీపీ నేతలపై పెట్టిన అక్రమ కేసుల్ని వెంటనే ఎత్తివేయాలని, వినుకొండలో లా అండ్ ఆర్డర్ ను అదుపులో ఉంచాలని కోరారు. వైసీపీ నేతల చిల్లర వేషాలకు టీడీపీ కార్యకర్తలు బయపడే పరిస్థితి లేదని, వైసీపీ నేతల రౌడీయిజానికి తగిన మూల్యం చెల్లించుకునే రోజు తొందరలోనే ఉందన్నారు.

## టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యం : కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

**- మహాశక్తి చైతన్యరథాన్ని ప్రారంభించిన టీడీపీ యువనేత**



నెల్లూరు (చైతన్యరథం): టీడీపీ మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యమని నెల్లూరు టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం సాయంత్రం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మహాశక్తి చైతన్య రథ యాత్ర కార్య క్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించి, అనంతరం మహాశక్తి చైతన్య రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ నెల్లూరు మునిసిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ పాల్గొన్నారు. మహాశక్తి కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 2వ తేది నుంచి చేపట్టనున్నట్లు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే టీడీపీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడిపత్రి కమిషనర్ నిర్లక్ష్య వైఖరి నశించాలి : జేసీ ప్రభాకర్ రెడ్డి

- **తాడిపత్రి మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత**
- **వారం రోజులుగా టీడీపీ కౌన్సిలర్ల నిరసన**
- **కమిషనర్ కనీసం తమతో చర్చించడంలేదని జేసీ ఆగ్రహం**

అనంతరపురం (చైతన్యరథం): అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. మున్సిపల్ కమిషనర్ వ్యవహారశైలిని నిరసిస్తూ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, టీడీపీ కౌన్సిలర్లు ఆందోళన చేపట్టారు. కమిషనర్ నిర్లక్ష్య వైఖరి నశించాలని, కమిషన్ వెంటనే సమాధానం చెప్పాలని నినాదాలతో హోరెత్తించారు. మున్సిపల్ కమిషనర్ ప్రోటోకాల్ పాటించాలని వారు డిమాండ్ చేశారు. టీడీపీ కౌన్సిలర్ల ధర్నా నేపథ్యంలో కమిషనర్ అక్కడే నిల్చుండిపోయారు. ఈ సమయంలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన కుమారుడు హర్షవర్ధన్ రెడ్డితో కలిసి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. హర్షవర్ధన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్‌ను ఆయన చాంబర్‌లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు అక్కడ స్పెషల్ పార్టీ పోలీసులను మోహరించారు. మున్సిపల్ కార్యాలయం వద్దే బైఠాయించిన జేసీ ప్రభాకర్‌రెడ్డి ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ప్రోటోకాల్ అంశాలను తాను పెద్దగా పట్టించుకోనని అన్నారు. తన తండ్రి హయాం నుంచి చూస్తే తాడిపత్రికి తమ కుటుంబానికి 120 ఏళ్ల అనుబంధం ఉందని తెలిపారు. తాడపత్రి తమకు ఇల్లు వంటిదని జేసీ తెలిపారు. "ఒకప్పుడు తాడిపత్రి నెంబర్ వన్ మున్సిపాలిటీ. ఇలాంటి మున్సిపాలిటీ దేశంలోనే ఎక్కడా లేదు. చూడండి... ఇక్కడంతా సెంట్రల్ ఏసీయే. అఖరికి నా బాత్రూం కూడా సెంట్రల్ ఏసీయే. అలాంటి మున్సిపాలిటీని సర్వనాశనం చేశారు. పరిస్థితులు ఇలా క్షీణిస్తుంటే చూస్తూ ఉండగలమా? అయినా మాకు ప్రోటోకాల్‌తో ఏం పని? నన్ను ఎక్కడికెళ్లినా గుర్తిస్తారు... నేను ఫ్లెక్సీలు కూడా వేసుకోను.. ఇవాళ మేం పోరాడుతున్నది మా కోసం కాదు. అనేక అంశాలు అపరిష్కృతంగా ఉన్నాయి. తాడిపత్రి మున్సిపాలిటీకి ఆర్థికంగా తీవ్ర నష్టం జరుగుతోంది. మున్సిపాలిటీ సంక్షేమమే మా పోరాటానికి ప్రధాన అజెండా. రాజ్యాంగం అమలు జరుగుతున్న సూచనలే లేవు. ఇంతకుముందు ఓ పోలీసు అధికారి (చైతన్య) ఉండేవాడు.... చెత్తబండి తీసుకెళితేనే హౌస్ అరెస్ట్ అనేవాడు. ఇప్పుడా పోలీసు అధికారి ఇక్కడనుంచి వెళ్లిపోయాడు... ఇప్పుడున్న పోలీసులు ఆలోచనాపరులు. వారి వల్ల నేను స్వేచ్ఛగా ధర్నా చేసుకోగలుగుతున్నాను. వారికి కృతజ్ఞతలు. నా బస్సుల వ్యాపారం, ఇంకా ఇతర అంశాలు ఏమనా అయిపోనీ గానీ.... నన్ను పెంచి పోషించిన ఊరు (తాడిపత్రి) ఉందే... దీనికోసం తగువులాడతాను, కొట్లాడతాను, ప్రాణాలైనా ఇస్తాను. హైటెక్ సిటీలో ఉండే సౌకర్యాలతో కూడిన మా ఏసీ మున్సిపాలిటీని అదే ప్రమాణాలతో కొనసాగించాలని కోరుకుంటున్నాం. మనం ఉంటాం, పోతాం... కానీ ప్రజల కోసం ఈ మున్సిపాలిటీ సజావుగా కొనసాగాల్సిన అవసరం ఉంది. అందుకోసమే మేం ఫైట్ చేస్తున్నాం. ఈ ప్రభుత్వం ఉంటే మరో 9 నెలలు ఉంటుందేమో. నేను 72 ఏళ్ల నుంచి ఇలాగే ఉన్నాను... ఇకముందు కూడా ప్రజల కోసమే ఉంటా. వాళ్ల (కేతిరెడ్డి పెద్దారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి)కు భయపడేది లేదు. 72 ఏళ్ల నుంచి ఇలాగే ఉన్నా, ఈ గవర్నమెంట్ లేకుండా వాళ్లను ఉండమనండి



చూద్దాం. అసలు వాళ్ల గురించి నేను మాట్లాడకూడదు. వాడు (కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి) చిన్నపిల్లవాడు... వాడికేం తెలుసు. అతడు కూడా ఓ వార్డు కౌన్సిలర్ కాబట్టి ఇక్కడికి వచ్చుంటాడు. వారం రోజుల నుంచి మేం నిరసనలు చేస్తున్నాం... డిమాండ్లపై కమిషనర్‌ను దండం పెట్టి అడిగాను... అందుకు సంబంధించిన విజువల్స్ కూడా ఉన్నాయి. నేనేమీ దబాయించి అడగలేదే. కమిషనర్ ఇక్కడ ఎన్ని రోజులు ఉంటాడు? నేను ఉన్నంత వరకు ఇక్కడే ఉంటా... ప్రాణాలు ఉన్నంత వరకు ఈ ఊరిని కాపాడుకుంటా. ఇప్పుడు జరుగుతున్నది రాజకీయ పోరాటం ఎంతమాత్రం కాదు. ఇది మున్సిపల్ కమిషనర్‌కు నా టౌన్‌కు మధ్య జరుగుతున్న వ్యవహారం. ఇది పొలిటికల్ అయితే బయటే చూసుకునేవాళ్లం" అంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

## టీడీపీ నాయకులను చంపేందుకు ఎమ్మెల్యే కుట్ర

**వినుకొండ ఘటనపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపణ**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొంతమంది పోలీసు అధికారులు అధికారపార్టీ నాయకులకు దాసోహమంటున్నారన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడికి పాల్పడి.. శాంతిభద్రతలకు భంగం కలిగించారు. వినుకొండ ఘటనలో తెలుగుదేశం పార్టీ నాయకులను చంపడం కోసం ఎమ్మెల్యే కుట్ర పన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాంబశివరావు కొంచెం ఇంగితజ్ఞానం ఉపయోగించి ఉంటే.. గాలిలోకి కాల్పులు జరపాల్సిన అవసరం వచ్చేది కాదు, శాంతి,భద్రతలకు విఘాతం కలిగేదికాదు. నరసరావుపేట ఎస్పీ సైతం నిష్పక్షపాతంగా వ్యవహరించలేదు.. ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వలేదు, ఫోన్‌లో మెసేజ్ పంపినప్పటికీ స్పందించలేదు. ఎస్పీ ప్రతిపక్షాల ఫోన్లకు స్పందించరా.. ఎస్పీ సేవలు తెలుగుదేశం పార్టీ వారికి అందించరా.. కేవలం వైసీపీ శ్రేణుల కోసమే ఎస్పీ పని చేస్తారా.. బొల్లా బ్రహ్మనాయుడు కళ్లల్లో ఆనందం చూసేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేస్తారా.. అంతలా అధికార పార్టీకి దాసోహం అవుతారా? వినుకొండ ఘటనలో ఎస్పీ సరిగా స్పందించకపోవడంతో ఐజీకికి మెసేజ్ పంపా.. అయినా స్పందించలేదు. డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి మెసేజ్ పంపినప్పటికీ ఆయన కూడా స్పందించలేదు. అధికారపార్టీ వారు చేస్తే ఒప్పు, ప్రతిపక్షపార్టీ వారు చేస్తే తప్పు అన్న విధానంతో పోలీసులు ముందుకెళ్తున్నట్టుంది. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన కౌ ఫారం(ఆవుల క్షేత్రం) కోసం దళితుల అసైన్డ్ భూముల మట్టిని అక్రమంగా తరలించుకున్నారు.. అది బయటపెట్టినందుకే టీడీపీ నాయకులపై కక్షకట్టారు. టీడీపీ నేతలపై ఎమ్మెల్యే తప్పుడు కేసు పెట్టారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, తదితరులపై ఎమ్మెల్యే పెట్టిన దొంగ కేసు తీసివేయాలి. ప్రదర్శనగా పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్న టీడీపీ నాయకులపై ఎమ్మెల్యే, సీఐ దాడి చేయడం వారిని చంపేసేందుకే. సీఐ దగ్గరుండి ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీ వారిపై లాఠీఛార్జ్ చేసి రెండు రౌండ్లు గాల్లో కాల్పులు జరపడం కూడా ఎమ్మెల్యేను తృప్తిపరచడం కోసమే. లోకేశ్ యువగళం పాదయాత్ర వినుకొండలోకి రాకుండా సజ్జల, బొల్లా బ్రహ్మనాయుడు ఆడుతున్న డ్రామా ఇది. వినుకొండ సీఐపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే వీఆర్‌కు పంపాలి. జీవీ ఆంజనేయులుపై పెట్టిన అక్రమ కేసు ఎత్తి వేయాలి. బొల్లా బ్రహ్మనాయుడిపై హత్యాయత్నం కేసు పెట్టాలి.. వినుకొండలో 144 సెక్షన్ పెట్టాల్సిన అవసరమే లేదు. పోలీసులు వివక్షత చూపించకుండా అన్ని పార్టీలను సమ దృష్టితో చూడాలి, అందరికీ ఒకేలా సేవలందించాలని టీడీపీ తరపున వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

## పార్వతీపురం టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా బోనెల విజయ్ చంద్ర

పార్వతీపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా బోనెల విజయ్ చంద్రను నియమిస్తూ గురువారం పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పత్రికా ప్రకటన విడుదల చేశారు.

నేరగాడి పాలనలో

# గాల్లో దీపంగా ఆడబిడ్డల జీవితాలు

- జగన్‌రెడ్డి అసమర్థత, నిర్లక్ష్యం ఖరీదు మహిళలు, చిన్నారుల మాన, ప్రాణాలు
- అన్న వచ్చాడు.. ఆడబిడ్డలు, చిన్నారులపై అత్యాచారాలు, హత్యలు, అపహరణలు ఎక్కువయ్యాయి
- కేంద్రహోంశాఖ నివేదికపై జగన్ సమాధానమేంటి
- సీఎంపై తెలుగు మహిళ అధ్యక్షురాలు అనిత ధ్వజం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు రక్షణ కరువైందని తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆవేదన వ్యక్తం చేశారు. నేరగాడి పాలనలో రాష్ట్రంలో ఆడబిడ్డల జీవితాలు గాల్లో దీపంలా మారాయన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అన్న వస్తున్నాడు... ఆడబిడ్డల్ని ఉద్ధరిస్తాడని మాయమాటలు చెప్పిన జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మహిళలు, చిన్నారుల మానప్రాణాలతో ఆటలాడుతున్నారన్నారు. మహిళలు, చిన్నారుల అదృశ్యం, ఇతర ఘటనలకు సంబంధించిన వివరాల్ని కేంద్రహోం మంత్రిత్వశాఖ ఆధారాలతో సహా పార్లమెంట్ ముందు ఉంచింది. ఈ లెక్కలు మేం చెబితే, మాపై ఎదురుదాడి చేస్తారు. మరిప్పుడు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నివేదికపై జగన్ రెడ్డి, మహిళా మంత్రులు, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ ఏం సమాధానం చెబుతారు? అత్యాచారాలు, ఇతర దారుణాలకు బలైన బాధితురాళ్లకు రూ.155 కోట్ల పరిహారం ఇచ్చామని హోంమంత్రి చెప్పడం ఆడజాతికే అవమానకరం. మహిళలు, చిన్నారులు మానప్రాణాలకు ఖరీదు కడతారా.. మీ ఇళ్లలో ఎవరికైనా ఇలా జరిగితే అలానే నష్టపరిహారం తీసుకొని వదిలేస్తారా? జగన్ రెడ్డి, హోంమంత్రి ఇచ్చే రూ.5లక్ష లు, రూ10లక్షలతో బాధితురాళ్లు జీవితాంతం బతికేస్తారా? వారిపై పడిన మచ్చలు తొలగిపోతాయా అని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

### వాస్తవాలు మాట్లాడితే తప్పుడు కేసులు పెట్టి, విషప్రచారం చేశారు

రాష్ట్రంలో రోజుకి సగటున 24 మంది మహిళలు, 9మంది బాలికలు, మొత్తంగా 33 మంది అదృశ్యమవుతున్నారన్న చేదు నిజం నిజంగా ప్రతిపక్షాల్ని, మహిళాలోకాన్ని ఉలిక్కిపడేలా చేసిందని అనిత అన్నారు. కేంద్రహోం శాఖ వెల్లడించిన వివరాలపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారు. జగన్ రెడ్డి, మంత్రులు ఎవరూ స్పందించరు.. పోనీ డీజీపీ స్పందిస్తారా అంటే అదీలేదు. నాలుగేళ్లుగా ఆడబిడ్డలు, చిన్నారుల అదృశ్యం,, ఇతర దారుణాలపై గొంతు చించుకుంటుంటే, మాపై తప్పుడు కేసులు పెట్టడం, సోషల్ మీడియాలో విషప్రచారం చేయడం చేశారు. మరిప్పుడు అదే పని కేంద్రహోంశాఖపై కూడా చేస్తారా అని అనిత ప్రశ్నించారు. 2019 నుంచి 2021 వరకు చూస్తే, రాష్ట్రంలో బాలికల అపహరణ కేసుల్లో 53 శాతం పెరుగుదల నమోదైంది. మహిళలపై జరిగిన నేరాల పెరుగుదల శాతం 2019 నుంచి 2021 నాటికి 43.45 శాతం పెరిగింది. మొత్తంగా వైసీపీ ప్రభుత్వంలోనే మహిళల, బాలికల అపహరణ పెరిగిందని సాక్షాత్తూ ఎన్.సీ.ఆర్.బీ, కేంద్రహోం మంత్రిత్వశాఖ నివేదిక ఇచ్చింది. మీ దిక్కుమాలిన ప్రభుత్వంలో ఇన్ని దారుణాలు జరిగితే ఏం చర్యలు తీసుకున్నారో చెప్పకుండా లోకేశ్, చంద్రబాబు, పవన్ కల్యాణ్, అనితలను తప్పుపడతారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రే పెద్ద నేరస్తుడు. నేరస్తుడు అధికారం పీఠం ఎక్కితే, రాష్ట్రంలో దారుణాలు, నేరాలు, ఘోరాలు జరక్క, ప్రజాహిత కార్యక్రమాలు జరుగుతాయా అని అనిత ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డిని రోల్ మోడల్ గా తీసుకొని నేరసులు షేర్లేగిపోతున్నారు. స్వయంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలే సిగ్గు, శరం లేకుండా వ్యవహరించిన సందర్భాలు అనేకం. మహిళల్ని వేధించారనే ఆరోపణలు, అవినీతి ఆరోపణలు, ఇతరత్రా కేసులున్నవారే మంత్రివర్గంలో సభ్యులుగా, ఎంపీలు, ఎమ్మెల్యేలుగా ఉంటే, ప్రజలకు, సమాజానికి రక్షణ ఎక్కడ ఉంటుంది? తనచుట్టూ ఉండేవారినే జగన్‌రెడ్డి కట్టడి చేయకపోవడంతో, అధికారపార్టీ నేతలు కార్యకర్తలు మరింత బరితెగించి ప్రవర్తిస్తున్నారని అనిత విమర్శించారు. రాష్ట్రంలో ప్రతి 8 గంటలకు ఒక అత్యాచారం, 8 ఏళ్లలోపు చిన్నారులపై ప్రతి 12 గంటలకొక రేప్, ప్రతి 12గంటలకు ఒక కిడ్నాప్, ప్రతి గంటకు ఇద్దరు మహిళలపై లైంగిక వేధింపులు, ప్రతి మూడు గంటలకు ఒక హత్య, వారానికి సగటున నలుగురు ఎస్సీ, ఎస్టీ మహిళలపై అత్యాచారాలు, రోజుకి 9మంది బాలికలు, 24మంది మహిళల అదృశ్యం .. ఇవీ నాలుగేళ్లలో జగన్ రెడ్డి మహిళాసంక్షేమంలో సాధించిన ప్రగతి అని అనిత ఎద్దేవాచేశారు.

### అసమర్థుడి చేతగాని తనం వల్లే...

మహిళల రక్షణకు దిశా చట్టం తెచ్చామన్నారు. ఒక సంఘటనలో యువతిపై అత్యాచారానికి తెగబడి, అదే దిశా పోలీస్ స్టేషన్ ముందు పడేశారు. ఆ రోజునే జగన్ రాజీనామా చేయాలి. ఎందుకంటే ఎంతో ప్రతిష్టాత్మకంగా దిశాచట్టం, పోలీస్ స్టేషన్లు పెట్టామని చెప్పారు కదా! ముఖ్యమంత్రి అనాడే చర్యలు తీసుకొని ఉంటే నేడు మహిళలు, బాలికల అపహరణ, అత్యాచారాల్లో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచేదా? జగన్‌రెడ్డి చేతగానితనం, నిర్లక్ష్యం అంతిమంగా ఆడబిడ్డలు, చిన్నారుల జీవితాలను గాల్లో దీపాలుగా మార్చాయి. నాలుగేళ్లలో 1,22,000 మంది మహిళలపై అఘాయిత్యాలు జరిగాయి. ఇదీ అన్న సాధించిందని అనిత అన్నారు. నాలుగేళ్లలో 22,278 మంది మహిళలు కనిపించకుండా పోయారు. 7,918 మంది చిన్నారులు అదృశ్యమయ్యారు. మహిళలపై జరిగిన దాడులు 14,438.. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగిన ఘటనలు 6,604.. చిన్నారులపై జరిగిన నేరాలు 7,841.. సైబర్ నేరాలు 5,660.. గృహహింస ఘటనలు 15,065.. గ్యాంగ్ రేపులు 44.. యాసిడ్ దాడులు 9.. హత్యలు 991.. స్థానికసంస్థల్లో మహిళలపై జరిగిన వేధింపులు 442.. వాలంటీర్ల వేధింపుల ఘటనలు 4,320... ఇవీ అన్న సాధించిన అద్భుతాలు. అధికారికంగా నమోదు కానివి ఇంకా 36,000 ఘటనలున్నాయి. జగన్‌రెడ్డి పాలనలో మహిళల మనుగడ ఎంత దారుణంగా మారిందో చెప్పడానికి ఈ గణాంకాలే నిదర్శనం. ఇన్ని దారుణాలు జరిగినా సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి కుర్చీలో కొనసాగుతున్నారు. స్వతహాగా నేరస్తుడైన వ్యక్తి పాలనలో మహిళలు, చిన్నారులకు రక్షణ ఉంటుందనుకోవడం అత్యాశే అన్నారు.

### మహిళా కమిషన్ వ్యవహారశైలి హేయాతిహేయం

మహిళలు, చిన్నారుల రక్షణ విషయంలో ముఖ్యమంత్రి ప్రవర్తన సభ్యసమాజం తలదించుకునేలా ఉంటే, మహిళాకమిషన్, ఆ విభాగం ఛైర్ పర్సన్ వ్యవహారశైలి అత్యంత హేయంగా ఉందని అనిత మండిపడ్డారు. విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో దివ్యాంగురాలిపై సామూహిక అత్యాచారం జరిగితే, బాధితురాలిని పరామర్శించడానికి వెళ్లిన టీడీపీ అధినేత చంద్రబాబు, మహిళానేతలకు మహిళా కమిషన్ నోటీసులిచ్చింది. ప్రతిపక్షనేత చేసిన నేరం ... అత్యాచార బాధితురాలిని పరామర్శించి.. ఆమె కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం. అదే మహిళా కమిషన్‌కు రేపల్లె రైల్వేస్టేషన్లో జరిగిన అత్యాచారం సహా, అనేక దారుణాలు కనిపించలేదు. రైల్వేస్టేషన్లో భర్త, పిల్లల ఎదుటే వివాహితపై కొందరు కామాంధులు అత్యాచారానికి తెగబడితే స్పందించలేదు. గుంటూరు జిల్లా తుమ్మపూడిలో ఇంట్లోకి చొరబడి గ్యాంగ్ రేప్ చేశారు..నరసరావుపేటలో అనూష అనే బీ.టెక్ విద్యార్థినిని నడిరోడ్డుపై హత్యచేశారు... రాజమహేంద్రవరంలో చిన్నారిపై సామూహిక అత్యాచారం లాంటి దారుణాలపై స్పందించడానికి మహిళాకమిషన్‌కు సమయంలేదు. మహిళలపై అఘాయిత్యాలు జరిగితున్నాయి అని స్వయంగా అధికారపార్టీ మహిళా ఎమ్మెల్యే అన్నా ప్రభుత్వంలో స్పందన లేదు. రాష్ట్రంలో మహిళలు చిన్నారులపై జరిగిన దారుణాల్ని మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నిస్సిగ్గుగా సమర్థించుకుంటోంది. దేశంలో ఏపీ 11వ స్థానంలో ఉందని, మాకంటే పైన 10రాష్ట్రాలు ఉన్నాయని చెప్పడం సిగ్గుచేటు కాదా అని అనిత నిలదీశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు మహిళలంటే గౌరవం లేదంటా... జగన్‌కు బాగా గౌరవమర్యాదలు ఉన్నాయని మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ అంటున్నారు. ముఖ్యమం త్రికి గౌరవమర్యాదలు ఉండబట్టేనా ఇన్ని వేలమంది మహిళలు, చిన్నారులు కనిపించకుండాపోయారు. జగన్ రెడ్డికి మహిళలపై గౌరవం ఉండబట్టేనా తల్లి, చెల్లిని రాష్ట్రం నుంచి తరిమేశారు.. గంట, అరగంటా అన్న మంత్రుల్ని, నగ్నంగా ఊరేగిన ఎంపీని పక్కన పెట్టుకొని నవ్వుతున్నారు. ఇంతనీచంగా మీ నాయకుడిని సమర్థించుకోవడం సరి కాదని అనిత హితవు పలికారు. పవన్ కల్యాణ్ కు నోటీసులిచ్చిన మహిళాకమిషన్ వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు ఎందుకివ్వలేదు. ఆయన చేసింది సబబేనని సమర్థిస్తున్నారా? గంట, అరగంటా అంబటి రాంబాబు, అవంతి శ్రీనివాస్‌కు, ఎందుకు నోటీసులివ్వలేదు? టీడీపీ సహా, ఇతర ప్రతిపక్ష పార్టీల మహిళానేతల్ని దూషిస్తూ, అసభ్యకర కామెంట్స్, పోస్టింగ్స్ పెడుతున్నవారికి నోటీసులు ఇవ్వరు. ఎందుకంటే అవన్నీ ఆమె దృష్టిలో నేరాలు, ఘోరాలు కావని అనిత దుయ్యబట్టారు.

### బాబాయ్ హత్యకేసు నుంచి బయటపడటమే జగన్‌కు ముఖ్యం

సిగ్గులేని జబర్దస్త్ నటి ఒకామె.. ఒకటీ రెండూ ఘటనలకే ఇంతగా ఎందుకు బాధపడుతున్నారని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సాటి ఆడబిడ్డల మానప్రాణాలపై అంత తేలికగా మాట్లాడుతున్న ఆమెను ఏమనాలి? మహిళలు చిన్నారుల జోలికి వచ్చినవాళ్లను దారుణంగా శిక్షిస్తే, ఎవరైనా వాళ్లపై చెయ్యేస్తారా? ఆ పని చేయలేని దద్దమ్మలు మీరు. అందుకే నేరగాళ్లు, కామాంధులు రెచ్చిపోతున్నారు. ప్రశ్నిస్తున్న మమ్మల్ని దుర్భాషలాడటం, వ్యక్తిత్వహననానికి పాల్పడటం బాగాచేస్తారు. సొంత నియోజక వర్గంలో నాగమ్మ అనే దళిత మహిళపై దారుణంగా అత్యాచారానికి పాల్పడి, ఆమెను చంపేసినప్పుడే జగన్‌లో చలనం లేదు. ప్రొద్దుటూరులో 15ఏళ్లబాలికపై సామూహిక అత్యాచారం జరిగినా సీఎం పట్టించుకోరు. ముఖ్యమంత్రే పట్టించుకోకపోతే పోలీసులు న్యాయంచేస్తారా? డీజీపీ చర్యలు తీసుకుంటారా? తమబిడ్డలు కనిపించకుండా పోయారని పోలీసులుకు ఫిర్యాదు చేయడానికే తల్లిదండ్రులు భయపడుతున్నారు. హత్యలు, అత్యాచార కేసుల్ని పోలీసులు తమ సెటిల్మెంట్ల కోసం వాడుకుంటున్నారు. ఆడబిడ్డల ఓట్లతో జగన్‌కు పనిలేదు. ఎందుకంటే ఆయనకు కావాల్సింది బాబాయ్ హత్యకేసు నుంచి బయటపడటమే. ఇక రాష్ట్రం ఎటుపోయినా, ఆడబిడ్డల జీవితాలు ఏమైపోయినా పరవాలేదు. మహిళలు చిన్నారుల రక్షణను గాలికి వదిలేసిన జగన్, గంజాయి, మాదకద్రవ్యాల్లో మునిగితేలేవారికి అండగా నిలుస్తున్నారని అనిత విమర్శించారు.

# ఇంటింటా వంటింట్లో ధరల మంటలు!

అధిక ధరలు పేద,మధ్య తరగతి ప్రజలకు శాపంగా పరిణమించాయి. ఈ ధరాఘాతాన్ని ఎలా భరించాలి, ఎలా బతకాలి అంటు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆహార,నిత్యావసర వస్తువులు, కూరగాయలు సమస్త వస్తువుల ధరలు భరించలేనంతగా పెరిగి. పేద, మధ్య తరగతి వర్గాలు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. నెల రోజులుగా అంతకంతకూ ధరలు ఎగబాకినా పెదవి విప్పడం లేదు. ధరల పెరుగుదలపై ముఖ్యమంత్రి కనీసం ఉన్నతస్థాయి సమీక్ష కూడా చేయలేదు. ధరలెందుకు పెరుగుతున్నాయి? కారణాలేంటీ? ధరల నియంత్రణకు ప్రభుత్వ చేపట్టిన చర్యలేమిటీ? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నా వారి ఘోష ఆలకించే నాథుడే లేడు. కూరగాయలు,నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో నెలవారీ సంపాదనకు, ఖర్చులకు పొంతన లేని స్థితితో సామాన్యులు సతమతమౌతున్నారు. జగన్మోహన్ రెడ్డి పాలన బడుగు జీవులకు భాధలు తప్ప బతుకు లేకుండా చేసింది. భాధ్యత లేని ఏలుబడిలో పెరుగుతున్న ధరల దాటికి,పన్నుల బాదుడుకు ప్రజల జీవితాలు గిడస బారాయి. మార్కెట్లో ధరలు అమాంతం పెరిగిన ధరలను చూస్తే సన్నబియ్యం సాధారణ రకం 25 కేజీలు రూ.1,400 నుండీ 1,500లకు పెరిగి క్వింటా రూ.6000 వేలు అయింది.కందిపప్పు కేజీ రూ.160, చక్కెర కేజీ రూ.40, మినపప్పు కేజీ రూ.130, పెసర పప్పు రూ.140కి పెరగగా, వంట నూనె రూ.130 పైమాటే, ఇక కూరగాయలు ముట్టుకొంటే కాలిపోతు న్నాయి. అవి ఏవైనా కిలో రూ.60కి తక్కువలేదు. టమాటా కేజీ రూ.150 నుండి రూ.180కి ఎగపాకింది. పచ్చిమిర్చి రూ.150కు తగ్గడం లేదు. అల్లం కేజీ రూ.400 చేరింది.అన్ని రకాల కూరగాయల ధరలు మూడు నుండి నాలుగు రెట్లు పెరిగాయి. పట్టణానికి- పల్లెలకు, హోల్‌సేల్ దుకాణానికి- రిటైల్ దుకాణానికి కిలోకు రూ.5-10 వ్యత్యాసంతో రాష్ట్రమంతా ధరలు భగ్గుమంటున్నాయి. ఏం తినేటట్టు లేదు. ఏం కొనేటట్టు లేదని ప్రజలు వాపోతున్నారు. సన్న బియ్యం రేట్లు తగ్గిస్తామంటూ కేజీ సన్నబియ్యం రూ.44.50లకు విక్రయించేలా ట్రేడర్స్ ద్వారా కౌంటర్లు ప్రారంభించారు. ఈ కౌంటర్లకు స్పందన లేదు. టమోటా కేజీ రూ.150 చేరిన టమోట ధరను అదుపు చేసేలా రైతు బజార్లలో కేజీ టమోట రూ.50లకు విక్రయించేలా కౌంటర్లు ఏర్పాటు చేసినా స్టాక్ వచ్చిన గంటలోపే ఖాళీ అవుతోంది. బియ్యం, నిత్యావసర సరుకుల పెరుగదంతో సామాన్య దినసరి కూలీలు, భవన నిర్మాణ కార్మికులు,ఇతర కార్మికుల పరిస్థితి మరింత దారుణం. నిత్యావసర వస్తువుల ధరలు అమాతంగా పెరగడంతో ఎలా బతకాలని ప్రజలు దిక్కులు చూస్తున్నారు. నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో నేరుగా పైసలేస్తున్నాంకదా ధరలు పెరిగితే ఏమవుతుందిలే అని ప్రభుత్వ పెద్దల ఉద్దేశ్యంగా కనిపిస్తుంది.

ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు,కూరగాయల ధరలతో సతమతం అవుతున్న ప్రజలకు రానున్న రోజుల్లో పప్పుల ధరలు మరింత భారం కాబోతున్నాయి. రానున్న రోజుల్లో పప్పుల ధరలు గరిష్ట స్థాయికి చేరవచ్చని క్రిసిల్ రేటింగ్ అంచనా వేసింది. ఇది సామాన్యులను మరింత కలవర పెడుతున్నది. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడానికి అవకాశాలున్నా ప్రభుత్వాల నిర్లిప్తత కారణంగా దిగుమతులుపై ఆధార పడటంతో పప్పుల ధరలు పెరిగిపోతున్నాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో వాతావరణం అనుకూలించక పంటలపై తీవ్ర ప్రభావం పడింది. కూరగాయల సాగుపై ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందు చూపు కొరవడటం,రైతులకు తగిన ప్రోత్సాహం అందక పోవడం, ఇవన్నీ ధరల మంటలకు ఆజ్యం పోస్తున్నాయి. కూరగాయలు, పప్పు ధాన్యాల సాగు విస్తీర్ణం,దిగుబడులు పెంపులో తీవ్ర నిర్లక్ష్యం రాజ్యమెలడంతో కూరగాయలకు, పప్పులకు కొరత ఏర్పడి ధరలు ఆకాశంలో విహరిస్తున్నాయి. అంతేకాకుండా అధిక ధరల వైపరీత్యానికి వ్యాపారులు, దళారీలు కూడా కారణం. ఈ మధ్యన రిలయన్స్, అదానీ, ఫ్యూచర్ గ్రూపు వంటి కార్పొరేట్ సంస్థలు మార్కెట్‌ను హస్తగతం చేసుకుంటున్నాయి. అతి తక్కువకు రైతుల నుంచి కొనుగోలు చేసి కోల్డ్ స్టోరేజి గోదాముల్లో నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఒకేసారి ధరలు పెంచేసి దోచుకుంటున్నారు.ఈ దోపిడీని అడ్డుకునేందుకు ప్రభుత్వం సుముఖంగా లేదు. పైగా అయా సంస్థలకు అనుకూలంగా విధానాలు రూపొందించి అమలు చేస్తున్నాయి. ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. కానీ ప్రభుత్వం సరైన సమయంలో తగిన విధంగా స్పందించనందున ప్రజలు సమిధలవుతున్నారు. వైసీపీ ప్రభుత్వం రాగానే మార్కెట్ ఇంటెలిజెన్స్, మద్దతు ధరలు అన్నా ఆచరణలో అదేమీ లేదు. బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వలు, చట్ట వ్యతిరేక రవాణా వేటిపైనా విజిలెన్స్, కంట్రోలు లేకనే వ్యాపారులు రెచ్చిపోతున్నారు. టమాటా ధర రూ 150 అయ్యాక తీరిగ్గా రైతు బజార్లలో యాచికి అమ్మిస్తానంటోంది. ఒక మనిషికి రోజుకు ఒక కిలో ఇస్తున్నారు. దానికీ అధార్ కార్డు నిబంధన పెట్టారు. అన్ని రైతు బజార్లలో ఇస్తున్నారా అంటే అదీ లేదు. ధరల స్థిరీకరణ నిధి ఏమైందో తెలియదు.పెరిగిన ధరల దాటికి పేద, చిరు ఉద్యోగులు జీవించడానికే నానా అవస్థలు పడుతున్నారు. ప్రైవేటు రంగంలో పనిచేసే ఉద్యోగులే కాదు ప్రభుత్వంలో పనిచేసే చిరుద్యోగుల జీవన ప్రమాణాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ప్రతినెలా కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండటంతో ఇటీవల ప్రభుత్వ రంగంలో పనిచేసే ఉద్యోగులు కూడా అత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితులు చూస్తున్నాము.




గ్యాస్ సిలిండర్ ధర భారీ ఎత్తున పెరిగి సామాన్యుడి పెనుభారం అయింది. 2014 రాష్ట్రంలో వంటగ్యాస్ ధర రూ.414 రూపాయలు ఉండగా ఇప్పుడు గ్యాస్ రీఫిల్ సిలిండర్ ధర డెలివరీ ఖర్చుతో కలుపుకుంటే రూ.1200లకు చేరింది .కీలకమైన వంటగ్యాస్ ధరను ప్రజలు భరించలేనంతగా పెరిగిపోయింది. గ్యాస్ ధరలే కాదు ప్రజలపై ఏడా, పెడా పన్నుల భారం మోపి జలగల్లా జనం రక్తాన్ని కాసులుగా పిండుకొంటున్నది జగన్ ప్రభుత్వం. పెట్రోలు, డీజిలు ధరలు అంతే మండి పోతున్నాయి. లీటర్‌పై రాష్ట్ర ప్రభుత్వం రూ.4 అదనపు పన్ను వేశారు. ఇదే కాక రోడ్ల అభివృద్ధి పన్ను పేరుతో పెట్రోలుపై రూ.1.31 వేశారు, డీజిలుపై రూ.1.22 వేశారు ఇవన్నీ కలిపితే లీటర్ పెట్రోలుపై రూ.25, డీజిలుపై రూ.20 రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ భారం వేస్తుంది. అన్నీ రాష్ట్రాల కన్నా ఏపీ లోనే వ్యాట్ పన్ను అధికంగా వున్నట్లు కేంద్రం పార్లమెంట్‌లో వెల్లడించింది.పెట్రోల్, డీజిల్ ధరలు రూ.112, రూ.100 నుంచి ఏమాత్రం దిగువకు రాని పరిస్థితి ఉంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు ఇంటి అద్దెలు, విద్యుత్ ఛార్జీలు రక, రకాల పేర్లతో పెంచి ప్రజలపై రూ.54 వేల కోట్ల భారం వేశారు. సొంతిల్లు కలిగిన వారికి ఆస్తి పన్ను, విద్య, వైద్యంలో పెరిగిన ధరలతో అన్ని తరగతుల ప్రజలూ విల విల్లాడుతున్నారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రజల ఆదాయాలు లేకపోవడంతో కుటుంబ పోషణ కోసమే ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి.మరోవైపు ఉన్న అరకొర ఉపాధి కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమి తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం నిరుద్యోగ రేటు గణనీయంగా పెరుగుతోంది. అంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ రేటు 13.6శాతం పట్టణాలతో పాటు, గ్రామాల్లో కూడా పనులు లేక ఉసురోమంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీంతో ప్రజల కొనుగోలు శక్తి రోజు,రోజుకి తగ్గుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు దానికి భిన్నంగా వ్యవహరిస్తూ ప్రజలపై ఇష్టాను సారం భారాలు మోపుతూ నడ్డి విరుస్తున్నాయి.

అధికారంలోకి వస్తే ధరలు తగ్గించేందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారు. ధరలు పెరిగి ప్రజలు ఆహాకారాలు చేస్తున్నా పెరిగిన దరల పై ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ధరల పెరుగుదల పై సమీక్షించి ఎరుగరు. భాధ్యత లేని జగన్ ఏలుబడిలో ధరలు ఆకాశాన్ని అంటుతుంటే, ప్రజలు పాతాళంలోకి నెట్టబడ్డారు. పన్నులు మీద పన్నులు,చార్జీల మీద చార్జీలు పెంచి డబ్బులు గుంజుతూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పడం అంటే ఎవరి డబ్బుతో ఎవర్ని బాగు చేస్తున్నట్లు? సంక్షేమం పథకాల ద్వారా ప్రభుత్వం ఇస్తున్నది ఎంత? పన్నుల రూపంలో, చార్జీల రూపంలో, మద్యం ద్వారా గుంజుకొంటున్నది ఎంతో ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి. జగన్ పాలనలో సమస్త ధరలు పెరిగి ప్రజలు ఆర్థికంగా దివాళా తీశారు.

## జగన్ మామయ్యా రోడ్డు వేయడయ్యా

- రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు -





ఎర్రగొండపాలెం (చైతన్యరథం): తాము పాఠశాలకు వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేయాలంటూ ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం మద్దలకట్టలో విద్యార్థులు జగన్ మామయ్యను వేడుకున్నారు. చాట్లమడ గ్రామానికి చెందిన విద్యార్థులు రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తాము పాఠశాలకు వెళ్లేందుకు రోడ్డు సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. చాట్లమడ గ్రామం నుంచి నిత్యం సుమారు 60 మంది వరకు మద్దలకట్టలోని ప్రభుత్వ పాఠశాలకు వెళతారు. తాము పాఠశాలకు వెళ్లేందుకు కనీసం రహదారి కూడా సరిగ్గా లేక అష్టకష్టాలు పడాల్సి వస్తోందన్నారు. వర్షాకాలం వస్తే రహదారి మొత్తం బురదమయంగా మారి సైకిళ్లు కూడా వెళ్లలేక్లని దుస్థితి నెలకొందని, దీంతో పాఠశాల మానుకోవాల్సి వస్తుందని విద్యార్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. "విద్యార్థుల బాధ..రోడ్డు మాకు రాదా" అంటూ ప్లకార్డుల రూపంలో నిరసన తెలియజేశారు. స్థానిక మంత్రి ఆదిమూలపు సురేష్ దృష్టికి పలుమార్లు ఈ సమస్యను తీసుకెళ్లినా.. పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సీఎం జగన్‌ను కలిసిన వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి

అమరావతి: కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని కలిశారు. వివేకా హత్య కేసులో ఇటీవల కోర్టులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో పలువురు సాక్ష్యుల వాంగ్మూలాలు వెల్లడించిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

## వివేకా హత్య కేసుపై తెలుగుదేశం ప్రత్యేక వెబ్‌సైట్ ఆవిష్కరణ



అమరావతి (చైతన్యరథం) : మాజీ మంత్రి వివేకా హత్య కేసు అంశాలను క్రోడకరిస్తూ సామాజిక మాధ్యమాల్లో ఓ వెబ్‌సైట్ ప్రస్తుతం హల్ చల్ చేస్తుంది. http://vivekanandareddy kinyayam.in అనే లింక్ ద్వారా వెబ్ సైట్‌ను టీడీపీ అందుబాటులోకి తీసుకొచ్చింది. వైఎస్ వివేకాకు న్యాయం జరగాలంటూ ఈ ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించడం జరిగింది. వెబ్‌సైట్‌లో వివేకా హత్య జరిగిన రోజు నుంచి నేటిదాకా జగన్, అవినాష్ రెడ్డి, విజయసాయిరెడ్డిలు మాట్లాడిన వీడియోలతోపాటు కీలక విషయాలను పొందుపరిచింది.

దీంతో పాటు వివేకా రాజకీయ చరిత్ర, వైఎస్ కుటుంబ వంశ చరిత్ర... హత్యకు గురైన రోజు నుంచి చోటు చేసుకున్న పరిణామాలను విపులంగా వివరిస్తూ వెబ్‌సైట్ ఆవిష్కరణ జరిగింది. వివేకా హత్యపై జగన్ సహా వైసీపీ నేతలు గతంలో ఏం మాట్లాడారు.. ఇప్పుడేం మాట్లాడుతున్నారంటూ వెబ్‌సైట్‌లో పలు వీడియోలు అందుబాటులో ఉంచారు. వివేకా హత్య తదనంతర పరిణామాలు తేదీల వారీగా.. వెబ్‌సైట్‌లో వివరాలు పొందుపరిచారు. రాష్ట్ర ప్రభుత్వ విచారణ, సీబీఐ విచారణ ఛార్జ్ షీట్ వంటి పలు అంశాలు వెబ్‌సైట్‌లో ఉంచింది టీడీపీ.

## దేశకీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్ కలాం

- రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు
- మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం) : శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పట్టణ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, టీడీపీ మైనారిటీ నేతలతో కలిసి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ..భారతదేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు భారతరత్న, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం..శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగానే కాకుండా అరుదైన గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషిగా ఏపీజే అబ్దుల్ కలాం చరిత్రలో నిలిచిపోయారు. చివరి క్షణం వరకూ దేశం కోసం.. సమాజ శ్రేయస్సు కోసం.. యువత భవిష్యత్తు కోసం తపించారు. ఆయన 83 ఏళ్ల వయసులో 2015 జూలై 27న మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లోని ఐఐఎంలో ఉపన్యాసం ఇస్తూ హఠాత్తుగా మరణించారు.

## టీటీడీ అటవీ శాఖ కార్మికులకు సంఘీభావం తెలపిన పులివర్తి నాని




చంద్రగిరి (చైతన్యరథం): టీటీడీ అటవీ కార్మికులు నిరసన ప్రదర్శనకు చంద్రగిరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని సంఘీభావం తెలిపారు. టిటిడి పరిపాలన భవనం నుండి అలిపిరి సమీపంలో ఉన్న టీటీడీ అటవీ శాఖ కార్యాలయం వరకు కార్మికులతో కలిసి పులివర్తి నాని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇప్పటి వరకు ఒప్పంద కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు దృష్టికి వీరి సమస్యలు తీసుకెళ్లి పరిష్కార దిశగా చర్యలు చేపడతామని పులివర్తినాని హామీ ఇచ్చారు.

## నియోజకవర్గ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న కన్వీనర్ బొరగం



పోలవరం (చైతన్యరథం) : గోదావరి వరదల వలన కుక్కునూరు మండలం, గొమ్ముగూడెం, వెలేరుపాడు మండలం రేపాక గొమ్ము గ్రామస్థులు దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉన్న ప్రజలను నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు కలిసి అక్కడ సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలు తెలియజేయటం జరిగింది. కాలనీల వద్దకు విచ్చేసిన జాయింట్ కలెక్టర్, ఐటీడిఏ పీవో, ఆర్డీవో, తహశీల్దార్ పలువురు అధికారులతో బొరగం మాట్లాడుతూ.. పునరావాస కాలనీలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, బియ్యం, కూరగాయలు, పాలు, నిత్యావసర వస్తువులు, మంచినీరు అందించాలని, ప్రస్తుతం నివశిస్తున్న గ్రామాల్లో గత వరదల సమయంలో జరిగిన నష్ట పరిహారం ఇప్పటివరకు ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని ఆదేవిధంగా ఇప్పుడు వరదలకు బయటకు వచ్చిన వారికి రావాణా ఖర్చుల నిమిత్తం వ్యక్తిగత ఆర్థిక సహాయం చేయాలని అధికారులను కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన అధికారులు తప్పకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వటం జరిగింది. వారివెంట కుక్కునూరు, వేలేరుపాడు మండల పార్టీల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, అమరవరపు అశోక్, ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ, ఏలూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కుచ్చర్లపాటి అప్పలరాజు, రమణరాజు, సర్పంచ్‌లు కంటిపల్లి రామకృష్ణ, కొమ్మన వెంకటేశ్వరరావు , కంపెల నరసింహారావు తదితరులు ఉన్నారు.

## రత్నాల చెరువు ముంపు

# బాధితులను పరామర్శించి.. ఓదార్చిన టీడీపీ నేతలు

- టీడీపీ నాయకుల బృందం వద్ద తమ బాధలు చెప్పుకొని కన్నీటి పర్యంతమయిన బాధితులు



మంగళగిరి (చైతన్యరథం): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మంగళగిరి పట్టణం రత్నాల చెరువులోని ఎస్టీ కాలనీ ఇళ్లలోకి మోకాలు లోతు నీరుచేరి కాలనీ నివాసితులు గత నాలుగు రోజుల నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనితో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు టీడీపీ నాయకుల బృందం గురువారం ఉదయం రత్నాల చెరువులోని నీట మునిగిన ఇళ్లను, మగ్గాలను సందర్శించారు. ముంపు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ముంపు బాధితులకు అల్పాహారం అందజేశారు. బాధితుల కష్టాలను చూసిన టీడీపీ నాయకులు చలించి పోయారు. టీడీపీ నాయకుల వద్ద బాధితులు తమ ఇబ్బందులు చెప్పుకొని కన్నీంటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, అధికారులు తమ గోడును పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. ఇంట్లోని సామాన్లు, ఇంటి మట్టిగోడలు తడిచి పోయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు రోజులుగా నీరు అలాగే ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధులతో అవస్థలు పడుతున్నామని, కట్టు బట్టలతో ఎవరి ఇళ్లకు వెళ్ళగలం అంటూ వాపోయారు. మగ్గాల కిందకు నీరు వచ్చి నూలు, ఖరీదైన చీరలు తడిచిపోయి రూ వేలల్లో నష్టం వాటిల్లిందన్నారు. చేతి వృత్తుల వారికి పని కూడా లేకుండా పోయిందన్నారు. వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరడమే కాకుండా పాములు, విష పురుగులు మంచాలపైకి వస్తున్నాయని వాటితో సాహసం చేయాల్సి వస్తోందని టీడీపీ నాయకుల వద్ద ఆవేదనను వెళ్లబుచ్చుకున్నారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, వాలంటీర్లు వచ్చి రోడ్డుపై నుంచి చూసి వెళ్లిపోయారు తప్ప ఎటువంటి సహాయం కానీ, బాధితులను పరామర్శించడం కానీ చేయలేదని తెలిపారు. ఒక్క అవకాశం అంటూ గద్దెనెక్కిన సీఎం జగన్ పేదలను నట్టేట ముంచారని అన్నారు. ఆర్కే ఎన్నికల సమయంలో వచ్చి కాళ్లు పట్టుకొని, బుగ్గలు నిమురుతాడు తప్ప పేద ప్రజలకు చేసేది ఏమీ లేదన్నారు. ముంపు బాధితులకు ప్రభుత్వం తక్షణ సాయం కింద రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించడంతో పాటు



నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో నిరుపేదల బతుకులు విచ్ఛిన్నం అయ్యాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోతినేని శ్రీనివాసరావు, దామర్ల రాజు, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, గుత్తికొండ ధనుంజయరావు, కారంపూడి అంకమ్మరావు, పడవల మహేష్, వాకా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తితోనే రాష్ట్రంలో మార్పు

- టీడీపీతోనే మహిళా సాధికారత సాధ్యం - టీడీపీనే మహిళలకు రక్షణ కవచం - మాజీ మంత్రి గొల్లపల్లి



మల్కిపురం (చైతన్యరథం): మహిళా శక్తితోనే రాష్ట్రంలో మార్పు సాధ్యం అవుతుందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. గొల్లపాలెం గ్రామంలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకురాళ్లు ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తి పథకాల కరపత్రాలను పంచుతూ రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వ ఆవశ్యకతను తెలియజేసినారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంతోనే మహిళా సాధికారత సాధ్యం అయిందని అన్నారు. తెలుగుదేశ ప్రభుత్వం మహిళలకు రక్షణ కవచంలా పనిచేసేదని కానీ ఈనాడు మహిళలు బయటకు వచ్చి స్వతంత్రంగా తిరిగే పరిస్థితి లేదని అన్నారు. అన్నీ విధాల మహిళలకు భారంగా మారిన వైస్సార్సీపీ ప్రభుత్వ అధికార పీఠాన్ని కదలగొట్టగల శక్తి మహిళలకు మాత్రమే ఉందని గొల్లపల్లి అన్నారు. మన సొంత కుటుంబాన్ని ఆర్థికంగా బలపరచడానికి మహిళ ఎంత శ్రమ పడుతుందో, అదేవిధంగా విచ్ఛిన్నం అయిపోయిన రాష్ట్ర భవిష్యత్తు ను కాపాడి రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి మహిళా శక్తి కృషి చెయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. గత టీడీపీ సమయంలో లక్షలాది రూపాయల ఓ. యన్ జి సి గ్రాంట్ తో తెచ్చిన ఓటర్ కంటైనర్ ట్యాంక్ తో సెల్ఫీ ఛాలెంజ్ చేసినారు. ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన పాపానికి మీరు అభివృద్ధి చేయకపోగా, గత అభివృద్ధి ని ఈ ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందపాటి నాగేశ్వరావు, ఎంపీటీసీ మట్టా అనంత లక్ష్మి, మంగెన భూదేవి, కాంద్రేగుల భవానీ లావణ్య, బందెల పద్మ, కందికట్ల నిర్మలకుమారి, రాపాక అరుణ కుమారి, మట్టపర్తి లక్ష్మి, కేతా వెంకట లక్ష్మి, తాడి నాగదుర్గ, కడలి పద్మ, చింతలపల్లి నాగలక్ష్మి, ఉల్లంపర్తి దుర్గాభవాని, గుండుమేను గంగా సార దమ్మ, గుండుమేను వరలక్ష్మి, మందపాటి రాణి, పితాని సునీత, నాగళ్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కాలవలో పూడిక తీయడం చేతకాని నాయకులు

- ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



పొన్నూరు (చైతన్యరథం): కాలవలో పూడికలు తీయడం చేతకాని నాయకులు కూడా పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని నియోజకవర్గ టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మండిపడ్డారు. గురువారం నియోజకవర్గంలోని ఉప్పలపాడులో పర్యటించిన ఆయన... పంట కాలువలను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలవల్లో నీటిపారుదల సరిగా లేకపోవడంతో వరదనీరు పొలాల్లోని నుంచి బయటకు వెళ్లకపోవడంతో పంటలు దెబ్బతింటున్నాయన్నారు. రైతులు తమ పొలాల్లో నీటిని బయటకు పంపించేందుకు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అధికారులు ఈ విషయంలో స్పందించాలన్నారు. కాలువలో పేరుకుపోయిన తూటాకును వెంటనే తొలగించాలని, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న పూడిక పనులు చేపట్టాలన్నారు.

# జీవీ పై తప్పుడు కేసులు పెట్టడం దుర్మార్గం - మానుకొండ శివప్రసాద్



వినుకొండ (చైతన్యరథం): వెంకుపాలెం రెవిన్యూ గ్రామం సర్వే నెంబర్ 1 ప్రభుత్వం భూమిలో మట్టిని అక్రమంగా తరలించిందే కాక అధికారం ఉందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పై తప్పుడు కేసులు బనాయించడం దుర్మార్గమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, వినుకొండ నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ రావు ఖండించారు.
ఈ సందర్భంగా మానుకొండ శివప్రసాద్ మాట్లాడుతూ .. ప్రభుత్వ కొండ పోరంబోకు భూమిలో అక్రమంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన ఆవుల ఫారంకు వేల ట్రక్కులు మట్టిని తరలిస్తే చర్యలు తీసుకోవలసిన అధికారులు ఆందోళన చేపట్టిన టిడిపి నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రోద్బలంతోనే పోలీసులు అంజనేయులుపై కేసు నమోదు చేశారని శివప్రసాద్ పేర్కొన్నారు. అధికార పార్టీ వైకాపాకు తొత్తులా కొంతమంది పోలీసుల తీరు ఉందని.. తెదేపా నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టించడం దొంగల పార్టీకి దినచర్యగా మారిందని శివప్రసాద్ వ్యాఖ్యానించారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ అంజనేయులు, టిడిపి నాయకులు కార్యకర్తల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి అక్రమంగా తన ఆవుల ఫారంకు మట్టిని తరలించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పై కేసు నమోదు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నామ ని అన్నారు..

### అకాల వర్షాలకు దెబ్బతిన్న

## వరి పొలాలను పరిశీలించిన రావి



గుడివాడ (చైతన్యరథం) : గుడ్లవల్లేరు మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వరరావు పరిశీలించారు. మండలంలోని పొలిమెట్ల, కుచ్చికాయలపూడి, శేరి కలవపూడి,పెంజంద్ర, చిత్రం గ్రామాలలో వర్షాల కు మునిగి పోయిన పొలాలు పరిశీలించి గుడ్లవల్లేరు తాసిల్దార్, సంబంధిత వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులతో మాట్లాడి సత్వరమే ముంపు తొలగే ఏర్పాట్లు చేసి రైతులను ఆదుకోవాలని రావి డిమాండ్ చేశారు. వరద ప్రవాహానికి అడ్డుగా ఉన్న తూడు, గుఱ్ఱపుడెక్క తొలగించడానికి వర్షాలు ఎక్కువగా పడుతుండటంతో ప్రొక్లెయిన్లు అందుబాటులోకి రావట్లేదని అధికారులు తెలపగా, ఎన్ని ప్రొక్లెయిన్లు కావాలన్న మేము అందిస్తామని రావి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడుసుమిల్లి రామ్మోహన్ రావు,కొడాలి రామ రాజు,పొట్లూరి ఈశ్వరరావు,కాటూరి కిషోర్, గంగా భవాని, చలసాని చంటి,అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్,అట్లూరి నాని, జఫరుల్లా ఖాన్,బొప్పన శివప్రసాద్,మల్లా విజయ రామారావు,బెల్లంకొండ ఏడుకొండలు,పామర్తి సత్తిబాబు,మేకా అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు భరోసా ఇవ్వనున్న మహాశక్తి పథకాలు

- మహాశక్తి చైతన్యయాత్ర ప్రచార రథాన్ని ప్రారంభించిన పులివర్తి సుధారెడ్డి



చంద్రగిరి (చైతన్యరథం): చంద్ర గిరి నియోజక వర్గం నందు మహాశక్తి చైతన్య యాత్ర ప్రచారరథాన్ని టీడీపీ మహిళా నాయకురాలు పులివర్తి సుధారెడ్డి గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. టీడీపీ మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహాశక్తి పథకాలు మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతాయన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాది రూ.15000, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500 ఆర్థిక ప్రయోజనం, దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, రూరల్ ప్రాంతాల్లో ప్రయాణించే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తామని సుధారెడ్డి తెలిపారు. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## సమిష్టి కృషితోనే విజయం సాధ్యం

- చిదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి



జమ్మలమడుగు (చైతన్యరథం): సమిష్టి కృషితో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని నియోజకవర్గ టీడీపీ నేత, ఇన్ ఛార్జ్ చిదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్లు,యూనిట్,బూత్ ఇంచార్జ్ లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోల్ మేనేజ్మెంట్, పార్టీ బలోపేతం తదితర అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

ప్రస్తుతం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితా సవరణ జరుగుతోందని, ఈ కార్యక్రమంలో బీఎల్ఏలు పాల్గొనాలన్నారు. దొంగ ఓట్ల నమోదు పట్ల అప్రమత్తంగా ఉండాలని, చనిపోయిన ఓట్లను గుర్తించి తొలగించాలని కోరారు. ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం పక్కాగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం సర్వోన్నతమైన వ్యక్తి

- వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు




చిలకలూరిపేట (చైతన్యరథం): భారత్ ఎంతోమంది గొప్ప శాస్త్రవేత్తలకు జన్మనిచ్చిందని.. వారందరిలో కలాం సర్వోన్నతమైన వ్యక్తి అని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా చిలకలూరిపేటలోని టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ప్రత్తిపాటి పుల్లారావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... సంకల్పం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలైనా చేరగలమనే సందేశాన్ని యువతరానికి అబ్దుల్ కలాం అందించారని ప్రత్తిపాటి తెలిపారు. భారతదేశ రక్షణ రంగంలో అబ్దుల్ కలాం కృషి మరువలేనిదని.. రాష్ట్రపతిగా భావితరాలు ఉజ్వల పథంలో పయనించేలా ఎన్నో స్ఫూర్తి సందేశాలను అందించారని అన్నారు. దేశ అణు, శాస్త్రీయ రంగాలకు సరికొత్త మార్గనిర్దేశనం చేసిన దార్శనికులు అబ్దుల్ కలాం అని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సోదరభావంతో, ఐకమత్యంతో పనిచేయడంలో అబ్దుల్ కలాం ఆదర్శప్రాయులని అన్నారు. సామాన్య ప్రజానీకంలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచారని.. ఆదర్శానికి నిలువెత్తు రూపమని, యువతలో విజయకాంక్షలను రగిలించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అబ్దుల్ కలాం ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తసూచించారు.

### ప్రచారార్భాటం తప్ప జగన్‌పాలనలో..

## రైతులకు ఒరిగిందేమి లేదు



- మండిపడ్డ మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు

అనకాపల్లి (చైతన్యరథం): జగన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అన్నదాతలు ఆక్రందనకు గురౌతున్నారని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పేరిట జగన్ రెడ్డి రైతుల నెత్తిన కుచ్చుటోపి పెడుతున్నారని అన్నారు. అనకాపల్లి జిల్లాలో రైతాంగానికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జిల్లాలో సుమారు 40,000 మంది కౌలు రైతులు ఉండగా 5,000 మందికి కూడా గుర్తింపు కార్డులు లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల్లో జగన్ ఇచ్చిన ఏఒక్క హామిని కూడా అమలు చేయలేదని, రైతు భరోసా కేంద్రాలలో ఆర్భాటం తప్ప... రైతులకు ఒరిగిందేమి లేదన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటించే పరిస్థితులు దాపరించాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టిన పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతాంగం కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని సుమారు 36 వేల మంది రైతుల ప్రయోజనాలను జగన్ రెడ్డి ప్రభుత్వం దెబ్బతీసిందని తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతు ప్రయోజనాల కోసం లక్ష నుండి మూడు లక్షల వరకు పావలా వడ్డీ రుణాలను రద్దు చేశారని, చంద్రన్న పాలనలో మూడు లక్షల రుణానికి 6000 చెల్లిస్తే, జగన్ రెడ్డి పాలనలో 12000 చెల్లించాల్సి వస్తుందన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో బ్యాంకుకు ముందుగా వడ్డీ చెల్లించే రైతుకే లక్ష వరకు సున్నా వడ్డీ అమలు చేస్తున్నారని తక్కిన రైతులకు అన్యాయం జరుగుతుందని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వహణ కార్యదర్శి దాడి ముసలి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వారం రోజుల్లోనే ధాన్యం బకాయిలు చెల్లింపులు చేయగా జగన్ రెడ్డి పాలనలో నెలలు గడుస్తున్న బకాయిలు చెల్లించడం లేదని, ధాన్యం సేకరణ కూడా పూర్తిగా ఎత్తివేసారని జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మల్లవరపు నరసింహారావు మండిపడ్డారు.

## పల్నాడులో బొల్లా ఆగడాలకు అడ్డు అదుపు లేదు

- మండిపడ్డ తెనాలి శ్రావణ్ కుమార్



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ అరాచకాలకు రాష్ట్రంలో అడ్డుఅదుపు లేకుండా పోతుందని, పల్నాడు జిల్లా వినుకొండలో టీడీపీ నేతలు శాంతి యుతంగా నిరసన ప్రదర్శన చేస్తుంటే... వారిపై వైసీపీ నేత బొల్లా బ్రహ్మనాయుడు అతని అనుచరులు కవ్వింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గమని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఒక రౌడీలాగా టీడీపీ వారిపై కాలు దువ్వుతున్నాడని, పల్నాడులో యువగళం పాదయాత్ర జరగకుండా అడ్డుకోవాలని ఎమ్మెల్యే బొల్లా కుయుక్తులు పన్నుతున్నాడని ధ్వజమెత్తారు. బడుగు బలహీన వర్గాలకు లోకేష్ అండగా ఉన్నాడనే భయంతో అక్రమంగా దాడులకు పాల్పడుతున్నారని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం పాదయాత్ర కొనసాగుతుందన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాల్లో పంటలు దెబ్బతింటున్నా... జగన్ అండ్ కో చోద్యం చూస్తూ కూర్చోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వాలో కూడా ఆలోచన చేయకుండా దాడులకు పాల్పడటం చూస్తుంటే ఏమిచేయాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సకాలంలో అందించాల్సిన ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పనిముట్లకు నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పాదయాత్రలో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానన్న జగన్... ఇప్పటి వరకు ఆ హామీని ఎందుకు అమలు చేయలేదో చెప్పాలన్నారు. రైతుల ఆత్మహత్యలతో దేశంలోనే ఏపీ మూడవ స్థానంలో ఉండటం బాధాకరమన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 2వ స్థానంలో ఉందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజా మాస్టార్ వ్యాఖ్యా నించారు.

ఈ కార్యక్రమంలో కంచర్ల శివ రామయ్య, దామచర్ల శ్రీనివాసరావు, నాయుడు ఓంకార్, బొబ్బిలి రామారావు, రావిపాటి సాయికృష్ణ, షేక్ ఫిరోజ్, తలతోటి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్లు పూడిక తీసుకునేందుకు వర్ల కుమార్ రాజా ప్రొక్లైన్ వితరణ

- పంట కాలవలలో పూడిక తొలగింపు బాధ్యత మేము తీసుకుంటాం
- రైతుల పక్షాన తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది




పామర్రు (చైతన్యరథం) : వర్షాకాలంలో డ్రైన్ లు పూడుకుపోయి, పొలాలు వరద నీటితో మునిగిపోయి రైతులు అవస్థలు పడుతుంటే... పట్టించుకోవాల్సిన ప్రభుత్వాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమని, ఏడాదికి ఒకసారి పూడిక తొలగించాల్సి ఉన్నా.. నాలుగేళ్లలో ఒక్కసారి కూడా పూడిక తీయకపోవడం బాధాకరమని నియోజకవర్గ టీడీపీ నేత వర్ల కుమార్ రాజా ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల్ని ప్రభుత్వం పట్టించుకోకున్నా తెలుగుదేశం అండగా ఉంటుందన్నారు. ఈ మేరకు డ్రైన్లో పూడిక తొలగింపునకు జెసిబిని అందించారు. రైతులు డ్రెయిన్లలో పూడిక తొలగించుకోవడానికి సేవలు వినియోగించుకోవాలని, దానికి ఐయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని పేర్కొన్నారు. గత రెండు మూడు రోజులుగా అకాల వర్షాలతో పామర్రు నియోజకవర్గంలో వేలాది ఎకరాలలో పంటలు మునిగిపోయి రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే, వైసీపీ ప్రభుత్వం, పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. రైతు కష్టాలు, రైతు బాధలు, రైతు కన్నీరు చూసి చలించిపోయి తాను తనవంతుగా ఉడతా భక్తిగా ప్రొక్లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

జగన్‌రెడ్డి ఆర్.బి.కేల పేరుతో రైతు భక్షక కేంద్రాలు ఏర్పాటు చేశారని కుమార్ రాజా ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి , మచిలీపట్నం పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్, గ్రామ సర్పంచ్ కాకి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మ్యానిఫెస్టో ప్రకటించిన తర్వాత ప్రజల్లో మార్పు

- సూపర్ సిక్స్ పై ప్రజలు ఆకర్షితులవుతున్నారు
- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు మ్యానిఫెస్టో ప్రకటించిన తరువాత ప్రజల్లో మార్పు మొదలైందని... అందులో సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలు ఆకర్షితులవుతున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం మాధాపురం పంచాయతీ పరిధిలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. పీఆర్ కొట్టాల గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే మినీ మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాన్ని అందిస్తూ.. అందులోని పథకాలు.. వాటి వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. సంక్షేమ పథకాలు అందిస్తున్నామంటూ ప్రజలను కష్టాల పాలు చేశారన్నారు. పథకాలు కూడా కొందరికే అందిస్తూ మోసం చేస్తున్నారన్నారు. అందుకే చంద్రబాబునాయుడు అరు అద్భుతమైన పథకాలు తీసుకొచ్చారని.. వాటిపై ఇప్పటికే ప్రజల్లో మంచి స్పందన వస్తోందన్నారు. ముఖ్యంగా మహిళల కోసం రూపొందించిన పథకాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మరోవైపు గ్రామంలో సమస్యలు తెలుసుకుంటూ ఆమె ముందుకు సాగారు. కొన్ని సమస్యలు గుర్తించి.. అధికారంలోకి వచ్చాక వాటిని కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## జోగి రమేష్‌కు చెప్పులతో సమాధానం చెప్తాం

- గుంటూరులో మంత్రి దిష్టి బొమ్మ దగ్ధం



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్ లపై దుర్భాషలు ఆడిన మంత్రి జోగి రమేష్ వెంటనే క్షమాపణ చెప్పాలని, లేకుంటే తెలుగు మహిళలు చెప్పులతో సమాధానం చెప్తామని గుంటూరు జిల్లా తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి షేక్ రిజ్వాన హెచ్చరించారు. గురువారం జోగి రమేష్ వ్యాఖ్యలను ఖండిస్తూ గుంటూరు జిల్లా తెలుగుమహిళ ఆధ్వర్యంలో గురువారం జిల్లా టీడీపి కార్యాలయం బయట జోగి రమేష్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులకి టీడీపి అనుబంధ సంఘాల నేతలకు పెనుగులాట జరిగింది. అనంతరం గుంటూరు పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ రిజ్వాన మాట్లాడుతూ... ఈ రాష్ట్రానికి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఇంటిపైకి బజారు రౌడీలతో దాడి చేయించి మంత్రి పదవి తెచ్చుకున్న జోగి రమేష్.. అధికార మదంతో నోటికొచ్చినట్లు మాట్లాడటం దారుణమన్నారు. జోగి రమేష్ వ్యాఖ్యలకు ప్రజలు సిగ్గుతో తలదించుకుంటున్నారని అన్నారు. అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని జోగి రమేష్ గుర్తుంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రం నుంచి తరిమి తరిమి కొట్టే దాకా తెలుగు మహిళలు నిద్రపోరని హెచ్చరించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న వారికి త్వరలోనే తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు హెచ్చరించారు. వినాశనానికి దారితీసే విధంగా ప్రభుత్వం ఉందని ఇదే రీతిలో అసహ్యమైన వ్యాఖ్యలు చేస్తూ మహిళా లోకం సహించబోదని గుంటూరు తూర్పు తెలుగు మహిళ అధ్యక్షురాలు వజ్జా లక్ష్మి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ తెలుగు మహిళా అధికార ప్రతినిధి పేరం అనిత కుమారి, పశ్చిమ మహిళా ప్రధాన కార్యదర్శి ఘంటా మౌలిక, గుంటూరు పశ్చిమ అంగన్వాడీ అధ్యక్షురాలు చెంబెటి మణికుమారి,తుళ్లూరు మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీ తనూజ, తాడికొండ నియోజకవర్గ అధ్యక్షురాలు రామినేని శశికళ, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి ఇత్తడి రత్న కుమారి,మహిళా నేతలు బొంతు శివజ్యోతి,మొవ్వ శైలజ ,మీనాక్షి,పరిమళ తదితరులు పాల్గొన్నారు.

### మొండికాల్వ రైతులను ముంపు

# సమస్యల నుండి గట్టెక్కించిన వెనిగండ్ల

- ఊపిరి పీల్చుకున్న ఐదు గ్రామాల రైతులు
- ప్రొక్లయిన్ తో తూడు, గుర్రపుడెక్క తొలగింపు
- ఆనందంలో 1200 ఎకరాల ఆయకట్టు రైతులు



గుడివాడ, (చైతన్యరథం) : కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గం పరిధిలోని గుడ్లవల్లేరు మండలంలో ఉన్న మొండికాల్వ ఆయకట్టు రైతులను ముంపు సమస్యల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము గట్టెక్కించారు. దీంతో మొండికాల్వ ఆయకట్టు పరిధిలో ఉన్న కుచ్చికాయలపూడి, కల్వపూడి, చిరిచింతల, అంగలూరు, నూజెళ్ళ గ్రామాల రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ నెల 19వ తేదీన మొండికాల్వ ఆయకట్టు రైతులు తమ సాగునీటి సమస్యలను వెనిగండ్ల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే రైతులతో కలిసి మొండికాల్వ పరిస్థితిని వెనిగండ్ల పరిశీలించారు. ఈ సందర్భంగా మొండికాల్వలో భారీగా తూడు, గుర్రపుడెక్క పేరుకుపోయి ఉండడాన్ని గమనించారు. అలాగే పూడిక పనులు కూడా చేపట్టాల్సిన అవసరాన్ని గుర్తించారు. మొండికాల్వ ఆయకట్టు పరిధిలోని వందలాది ఎకరాల్లో ఇంకా వరినాట్లు ప్రారంభం కాకపోవడంపై వెనిగండ్ల ఆందోళన చెందారు. అదును దాటిపోతే దాని ప్రభావం ధాన్యం దిగుబడులపై పడుతుందన్న అంచనాకు వచ్చారు. వెనువెంటనే 20వ తేదీన వెనిగండ్ల ఫౌండేషన్ ద్వారా ప్రొక్లయిన్ ను సమకూర్చడం జరిగింది. తన సొంత ఖర్చులతో మొండికాల్వలో భారీగా ఉన్న తూడు, గుర్రపుడెక్కను తొలగిస్తూనే పూడికతీత పనులను కూడా వెనిగండ్ల స్వయంగా ప్రారంభించారు. ఈ పనులు పూర్తవుతున్న దశలో కుండపోత వర్షాలు మొదలయ్యాయి. మొండికాల్వలోకి భారీగా వరదనీరు చేరుతూ వచ్చింది. అప్పటి వరకు నీటిప్రవాహం సరిగా జరగక కనీసం సాగునీరు కూడా అందించని మొండికాల్వను బాగుచేయడం వల్ల ప్రస్తుతం వరద నీరంతా వేగంగా దిగువకు వెళ్ళిపోతోంది. దీంతో మొండికాల్వ ఆయకట్టు పరిధిలోని 1200 ఎకరాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా వారికి అండగా ఉంటానని వెనిగండ్ల చెబుతూ వస్తున్నారు. అన్నట్టుగానే సమస్యల్లో ఉన్నప్పుడు రైతన్నల వెన్నంటే ఉంటూ సాగునీరు, ముంపు సమస్యలన్నింటికీ పరిష్కారం చూపుతుండడం పట్ల వెనిగండ్లకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉండగా మొండికాల్వ పూడికతీత, తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించిన వెనిగండ్ల



మాట్లాడుతూ ఆయకట్టు రైతులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వెంటనే ఆయా సమస్యలను స్వయంగా పరిశీలించి రైతులతో మాట్లాడానని తెలిపారు. వెనిగండ్ల ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్రొక్లయిన్ ను రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చానన్నారు. తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులతో పాటు పూడికతీత పనులను కూడా చేపట్టామన్నారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో తనవంతు కృషిని శాయశక్తులా నిర్వహిస్తానని వెనిగండ్ల చెప్పారు.

## పొన్నూరులో మీ ఆగడాలు ఇక సాగవు

- భవన యజమానులకు అండగా టీడీపీ ఉంటుంది
- ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు (చైతన్యరథం): రోడ్డు విస్తరణ పేరుతో వైసీపీ నేతలు పొన్నూరులోని భవన యజమాలను బెదిరించాలని చూస్తే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు. గురువారం పొన్నూరు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పొన్నూరు పట్టణంలో రోడ్డు విస్తరణ నిర్వాసితులను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అతని అనుచరులు, మరో వైసీపీ నేత షేక్ సైఫుల్లా భయపెట్టి రాజకీయం చేస్తున్నారని, ఇందుకేనా ప్రజలకు మీకు ఓట్లు వేసి గెలిపించింది? అని నరేంద్ర ప్రశ్నించారు. నిజంగా పొన్నూరు అభివృద్ధిపై ఎమ్మెల్యే రోశయ్యకు చిత్తశుద్ధి ఉంటే ప్రజల్ని ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. విస్తరణ పేరుతో రహదారికి దూరంగా ఉన్న షాపులకు, భవనాలకు నోటీసులు ఇస్తున్న అధికారులు... అత్యంత రద్దీగా ఉండే ఎస్.పీ.పీ రోడ్డులో రాకపోకలు సాగించేందుకు అడ్డుగా ఉన్న వైసీపీ నాయకుడికి చెందిన భవనానికి ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అమాయక వైశ్య భవన యజమానులను భయపెట్టి అడ్డగోలుగా నోటీసులు జారీ చేయడం దుర్మార్గమన్నారు. టీడీపీ హయాంలో రోడ్డు విస్తరణ



పనులు ప్రారంభించడం జరిగిందని, అందుకోసం నాడు మా ప్రభుత్వం రూ.3.81 కోట్లు కేటాయించడం జరిగిందని, అధికార మార్పిడితో పనులు ఆగిపోయాయన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భవన యజమానులకు పరిహారం ఎందుకు ఇవ్వడం లేదో ఎమ్మెల్యే రోశయ్య చెప్పాలన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అండ చూసుకుని చోటామోటా నాయకులు బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని ధూళిపాళ్ళ నరేంద్ర హెచ్చరించారు. పొన్నూరులో వైసీపీ అగడాలు ఇక సాగవని, భవన యజమానులకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గం టీడీపీ నేతలు, మాదాల వెంకటేశ్వరరావు, పొన్నూరు నియోజకవర్గం ఎస్సీ మరియు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎద్దు సొంబాబు, పఠాన్ ఫిరోజ్ ఖాన్, పొన్నూరు పట్టణ మరియు మండల పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కలాం జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

- డాక్టర్ చదలవాడ అరవిందబాబు



నరసరావుపేట (చైతన్యరథం): అబ్దుల్ కలాం జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అరవిందబాబు మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరా లు అదిరోహించిన మహోన్నత శక్తిగా అబ్దుల్ కలాం ఎదిగారని చదలవాడ అరవింద బాబు కొని యాడారు. భారతదేశ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తిగా అబ్దుల్ కలాం చరిత్ర సృష్టించారన్నారు. ఒక పేద కుటుంబంలో పుట్టి కృషి, పట్టుదల తో దేశం గర్వించే స్థాయికి అబ్దుల్ కలామ్ ఎదిగారన్నారు.అబ్దుల్ కలామ్ జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

### నారా లోకేష్ సహకారంతో..

## ముంపు బాధితులకు భోజన ప్యాకెట్లు పంపిణీ

- తాడేపల్లి పట్టణం 11, 12 వార్డులలోని ముంపు బాధితులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేయించిన నారా లోకేష్

అమరావతి(చైతన్యరథం): గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో తాడేపల్లి పట్టణంలోని 11, 12 వార్డులకు చెందిన యం.ఎల్ కాలనీ, ఎర్రక్వారీలలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడవడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది. కనీసం వంట చేసుకోవడానికి, పడుకోవడానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనితో స్థానిక టీడీపీ నాయకులు గురువారం నీట మునిగిన ఇళ్లను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితుల సమస్యను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన వెంటనే స్పందించారు. టీడీపీ నాయకులను పంపించి ముంపు బాధితులందరికీ భోజనం ప్యాకెట్లను పంపిణీ చేయించారు. అలాగే రాత్రికి కూడా నారా లోకేష్ సహకారంతో బాధితులకు భోజనం ప్యాకెట్లు అందించడం జరుతుందని టీడీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి



నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయ, తాడేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, కాటాబత్తుని సాగర్, దుబాయ్ మస్తాన్, తోటకూర వెంకన్న, మోహన్, విజయ ఊర్మిళ, రమణ, షేక్ ఇలియస్, రఫీ, బాబావలి, హరి కృష్ణ, బాజీ, జిన్నా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ అసమర్థ పాలనకు వరినాట్లతో టీడీపీ నిరసన

**పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండల పరిధిలో గుంతలమయమైన అంతర్రాష్ట్ర రహదారిపై వరి నాట్లు వేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మురళీ మోహన్**



చిత్తూరు (చైతన్యరథం): వైకాపా అసమర్థ పాలనతో రహదారులన్నీ గుంతలమయమై పోయాయని పూతలపట్టు నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ డాక్టర్ మురళీ మోహన్ పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలోని పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని చిత్తూరు గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారి ఏడు కిలోమీటర్ల మేర గుంతల మయం కావడంతో ప్రజల ఇబ్బందులను గమనించి పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ మురళీమోహన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం కాశీరాల వద్ద నాగలితో దుక్కి దున్ని వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు-యాదమర్రి ప్రధాన రహదారిలో స్థానికులు ప్రయాణం సాగించాలంటే యాదమర్రికి వెళ్తున్నామా లేక యమపురికి వెళు న్నామో అర్థం కాక తీవ్ర ఇబ్బందులకు లోనవుతు న్నారని ఆయన అధికార పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇక యాదమర్రి స్థానికుడైన జెడ్పీటీసీ డెప్యూటీ చైర్మన్ ధనంజయరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, అధికార పార్టీ నాయకులు, అధికా రులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.. స్థానిక ఎమ్మెల్యేను గ్రామాల్లోని ప్రజలు రానీయడం లేదని చెప్తున్నారే గానీ ఎందుకు ప్రజలు రానీయడం లేదనేది ఆలోచించాలని ఆయన తెలిపారు.. గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డంతా బురదమయంగా మారి నడవడానికి వీలు లేకుండా తయారైందని, రోడ్డు బాగు చేయాలని పలుమార్లు ప్రజాప్రతినిధులను, అధికారులను విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని, అనేక మంది వాహనదారులు ఈ యాదమర్రి మార్గంలో వెళ్తూ రోడ్డు ప్రమాదాలకు గురై మరణించిన ఘటనలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. తెదేపా ప్రభుత్వంలో వేల కిలో మీటర్లు రోడ్లు వేశామని, గ్రామాల్లోనూ అందమైన సిమెంట్ రోడ్లు వేశామని గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వంలో రోడ్లపై ఏర్పడ్డ గుంతలను సైతం పూడ్చలేని పరిస్థితిలో జగన్ ప్రభుత్వం ఉందన్నారు. నియోజకవర్గ పరిధిలో ని అత్యంత కీలకమైన అంతర్రాష్ట్ర రోడ్డు ఊహించని స్థాయిలో గుంతలమయమైతే పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్ల మెంట్ కార్యదర్శి టి.హేమగిరి(చిట్టి), మండల అధ్యక్షులు మొరార్జీ, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రచ్చి.క్లస్టర్ ఇంచార్జ్ వి.చిత్ర,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి అమర్నాథ్ నాయుడు, మాజీ ఎంపీపీ రాజమణిక్యం, పూతల పట్టు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొరబాబు చౌదరి, మాజీ అధ్యక్షులు చంద్రమౌళి, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎం గుణశేఖర్, సర్పంచులు పి భగవతి రాజేంద్ర, జి.హేమయ్య నాయుడు, పూతలపట్టు నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, యూనిట్ ఇంచార్జ్ పట్టాభి, లక్ష్మీపతి నాయుడు, నాగరాజు, పార్లమెంట్ రైతు కార్యదర్శి గోవిందరాజులు నాయుడు, మండల తెలుగు రైతు అధ్యక్షులు వేణు నాయుడు, నియోజకవర్గ బీసీ నాయకులు పిడి వెంకటేష్ గౌడ్,మండల వాణిజ్య విభాగ అధ్యక్షు లు మురుగేష్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీరాములు యాదవ్,వరదరాజుల యాదవ్, మహబూబ్ బాషా,జగదీష్, బాబు, గోవర్ధన్, సుబ్ర మణ్యం, మునిరత్నం, బి.వెంకటేష్ నాయుడు, హేమచంద్ర,కుబేందర్ నాయుడు, కుమార్ మం డల నాయకులు రాజా,కృష్ణయ్య, కమల్నాథ్, దాము, మురుగేష్, రాజేంద్ర పాల్గొన్నారు

## వైసీపీ నాయకుల మాత్రమే ఆయన డీజీపీ కాదు

**- మండిపడ్డ కడప టీడీపీ నేతలు**



కడప (చైతన్యరథం): కడప జిల్లాలో జరుగుతున్న దౌర్జన్యా ర్ల లు, అరాచకాలు, దాడులపై డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని కలిసి వివరించేందుకు వస్తే కనీసం అనుమతి ఇవ్వకపోవడం దారుణమని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ నాయకులకు మాత్రమే అయన డీజీపీ కాదని.. రాష్ట్ర ప్రజలందరికీ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కడపకు విచ్చేసిన డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని కలిసేందుకు టీడీపీ రాష్ట్ర నాయకులు పోలీస్ అతిథి గృహానికి వచ్చారు. గంటసేపు అతిథి గృహం వద్దనే ఉన్నా.. కలిసేందుకు అనుమతి ఇవ్వలేదని టీడీపీ నేత శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పట్టపగలు నడిరోడ్లపై హత్యలు జరుగుతున్నా కూడా పోలీస్ శాఖ స్పందించకపోవడం దారుణమని.. పైగా తప్పుడు కేసులు పెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. పేదల భూములను అధికారపార్టీ నాయకులు అక్రమిస్తున్నారని ఆరోపించారు. వారికి పోలీసులు కూడా సహకరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో, జిల్లాలో ప్రకృతి సంపదను వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**- పునరావాసం, భోజన వసతి ఏర్పాటు**



జగ్గయ్యపేట (చైతన్యరథం): పెనుగంచిప్రోలు గ్రామంలో మునేరు వరద ప్రవాహం వల్ల గ్రామంలో సుమారు 100 గృహాలుపైన ముంపునకు గురయ్యాయి. ముంపుకు గురైన కాలనీ వాసులను నియోజకవర్గ టీడీపీ నేత శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గురువారం పరామర్శించారు. ముంపు బాధితులకు పునరావాసం మరియు భోజనం వసతి ఏర్పాట్లు చేయాలని తాతయ్య అధికారులకు సూచించారు. వరద ఉధృతి తగ్గిన అనంతరం ఆ ప్రాంతంలో జబ్బులు, వ్యాధులు ప్రబల్లే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో ఆరోగ్య కేంద్ర పర్యావేక్షణ చేసి వారికి వైద్య సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల సీతారామయ్య, జిల్లేపల్లి సుధీర్ బాబు, గజ్జి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దూది బ్రహ్మయ్య కుటుంబసభ్యుల్ని పరామర్శించిన కేశినేని



విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం 43 డివిజన్ అధ్యక్షుడు దూది బ్రహ్మయ్య కుటుంబ సభ్యుల్ని విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) పరామర్శించారు.అనంతరం దూది బ్రహ్మయ్య వారి తల్లి దూది సీతమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణ, ఎంఎస్ బేగ్ , రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ , వాణిజ్య విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సోలంకి రాజు, యేదుపాటి రామయ్య, సారెపల్లి రాధాకృష్ణ, సుకాసి సరిత, పలు డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : గోదావరి ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు అధికంగా ప్రవహించే అవకాశం ఉన్నందున నగర పాలక సంస్థ అధికారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. స్థానిక ఆర్యాపురం సత్యనారాయణ స్వామి ఆలయం సమీపంలో నల్లా ఛానెల్‌కు అనుసంధానమైన ఎన్ఆర్‌సీపీని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకులు నల్లా ఛానెల్‌ను పరిశీలించి మోటార్లు, నీటి ప్రవాహం తదితర అంశాలపై సూచనలు చేయడం జరిగిందన్నారు. వర్షాల సమయంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పని చేయని కారణంగా నల్లా ఛానెల్, ఎన్ఆర్‌సీపీ ఎగ్జిట్ పాయింట్లు సక్రమంగా పని చేయాలన్నారు. అవి సక్రమంగా పని చేయకపోతే తుమ్మలోవ, సీతంపేట, మూలగొయ్యి, ఆర్యాపురం తదితర ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉందన్నారు. ఏటీ నాగేశ్వరరావు పార్కు చెరువును ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్ కోసం ఎప్పటి నుంచో వినియోగించడం జరుగుతోందని, దానికి ఉన్న ఇన్‌లెట్ గేటును వర్షాకాలం సమయంలో సరైన సమయానికి ఓపెన్ చేయకపోతే తుమ్మలోవ అంతా నీట మునుగుతుందన్నారు. వర్షం తగిన తరువాత ఎగ్జిట్ పాయింట్ నుంచి ఆ నీటిని బయటకు పంపడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో గోదావరి వరద నీరు నగరంలోకి రాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఇక పారిశుద్ధ్య కార్మికుల విషయానికి వస్తే వారి ఆరోగ్యాన్ని పాలకులు, నగర పాలక సంస్థ అధికా రులు పూర్తిగా గాలికి వదిలేసినట్టు అనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణంతో సంబంధం లేకుండా నిత్యం డ్రైనేజీల్లోని మురుగునీటిలో పని చేసే పారిశుద్ధ్య సిబ్బందికి ఇబ్బంది లేకుండా గతం కౌన్సిల్ సమయంలో గమ్‌బూట్స్, ఆయిల్ ప్యాకెట్లు, వర్షాకాలంలో వాటర్ ప్రూఫ్ జాకెట్లు, క్యాప్‌లు ఇచ్చే వారని గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా ఇస్తున్నారేమోనని అడగ్గా పారిశుద్ధ్య సిబ్బంది నుంచి చిరునవ్వు తప్పితే సమాధానం రాలేదన్నారు. వారి కాళ్లు కడిగేసి కాళ్లకు దండాలు పెట్టడం కాకుండా వారి ఆరోగ్యాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గతంలో ఏవైతే ఇచ్చే వారో వాటిని సక్రమంగా ఇచ్చేందుకు పాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. టీడీపీ నగర కమిటీ, పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు, ఆయా విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పదవి కాపాడుకోవడం కోసమే బూతులు తిడుతున్న జోగి రమేష్

**- తిరువూరులో మంత్రి దిష్టి బొమ్మ దగ్ధం**



తిరువూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై మంత్రి జోగి రమేష్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తిరువూరు పట్టణంలో జోగి రమేష్ దిష్టి బొమ్మను టీడీపీ శ్రేణులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ శావల దేవదత్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒక మంత్రి పోయాడనుకుంటే మరో మంత్రి జోగి రమేష్ బూతులు మంత్రి తయారయ్యా డని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని, తన మంత్రి పదవి కాపాడుకోవడం కోసం దుర్మార్గమైన భాషతో బూతులు తిడుతూ అసభ్యకరంగా మాట్లాడి రాష్ట్ర పరువు తీస్తున్నారని మండిప డ్డారు. సభ్యసమాజం తలదించుకునేలా వైసీపీ మంత్రుల వ్యవహార శైలి ఉందని, రాబోయే రోజుల్లో వారికి తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. గృహనిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న జోగి రమేష్ పదవికి అనర్హుడని వెంటనే ఆయన పదవికి రాజీనామా చేయాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు.

## ఉధృతంగా మున్నేరు..

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎన్టీఆర్ జిల్లా ఐతవరం గ్రామం వద్ద మున్నేరు పొంగి ప్రవహిస్తోంది. వరద ప్రవాహం జాతీయ రహదారిపైకి రావడంతో వాహనాలు రాకపోకలకు అంతరాయం కలిగింది. జాతీయ రహదారిపై దాదాపుగా 2 కిలోమీటర్ల మేర రాకపోకలు అగిపోయాయి.దీంతో జాతీయ రహదారిపై వందలాది వాహనాలు అగిపోయాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాల రాకపోకలను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జాతీయ రహదారిపై ఒకవైపున మున్నేరు వాగు ప్రవాహ ఉధృతి తీవ్రంగా ఉండడంతో.. రెండో వైపు నుంచి వాహనాలను పంపించేందుకు పోలీసులు యత్నించారు. భారీ వాహనాలను మాత్రమే అనుమతిస్తూ మిగిలిన వాటిని పోలీసులు ఆపేశారు. తెలంగాణ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు మున్నేరుకు భారీగా వరద వస్తోంది. దాదాపుగా లక్ష 30వేల క్యూసెక్కుల వరద నీరు మున్నేరును తాకింది. దీంతో జాతీయ రహదారిపైకి వరద నీరు చేరుకుంది. మున్నేరుతో పాటు కట్టలేరు, వైరా ఏరు వరద కూడా కలిసి ప్రవహిస్తుండటంతో ఒక్కసారిగా విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వరద నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.

విజయవాడ-హైదరాబాద్ రహదారిపై నిలిచిన వాహనాలు



## అమిత్ షా తెలంగాణ పర్యటన వాయిదా

- మళ్లీ ఎప్పుడు ఉంటుందో త్వరలో వెల్లడి



హైదరాబాద్ : కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన వాయిదా పడింది. భారీ వర్షాల కారణంగా ఆయన రాష్ట్ర పర్యటనను వాయిదా వేసినట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి. తిరిగి ఆయన పర్యటన ఎప్పుడు ఉంటుందో పార్టీ త్వరలో వెల్లడించే అవకాశముంది. ఇంతకుముందు ప్రకటించిన దాని ప్రకారం, ఈ నెల 29న అమిత్ షా తెలంగాణకు రావాల్సి ఉంది. ఉదయం ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వచ్చి, పార్టీ కోర్ కమిటీ భేటీలో పాల్గొని, ఆ తర్వాత జిల్లాల అధ్యక్షులతో సమావేశం కావాల్సి ఉంది. ఎన్నికల నిర్వహణ కమిటీ, మేనిఫెస్టో కమిటీ, పార్టీలో చేరికలు, ఎన్నికల్లో గెలుపు కోసం ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై రాష్ట్ర నేతలతో చర్చిస్తారని తొలుత భావించారు. అయితే రాష్ట్రంలో కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో ఆయన పర్యటన వాయిదా పడింది.

## బెంగళూరుకి వచ్చేసిన డ్రైవర్ లేని కారు

- ఫిదా అవుతున్న నెటీజన్లు



బెంగుళూరు : భారత్ లోని బెంగళూర్ రోడ్లపై వింత ఆకారంలో ఉన్న డ్రైవర్‌లెస్ కారు తిరగడంతో అందరూ ఆశ్చర్య పోయారు. రోజు రోజుకు సాంకేతి కత పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్తులో డ్రైవర్‌లెస్ కారులు రానున్నాయి. ఇప్పటికే కొన్ని దేశాల్లో ఈ డ్రైవర్‌లెస్ కారులు తిరుగుతున్నాయి.బాలీవుడ్ సినిమాలోని కారు లాగా ఉందని ఓ వినియోగ దారుడు ఇందుకు సంబంధించిన వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఇది చూసిన నెటీజన్లు డ్రైవర్ లేకుం డా కూడా ఇంత ట్రాఫిక్‌లో ఎలా నడుస్తుందని ఆశ్చర్య పోయారు. అయితే ఈ కారును జీప్యాడ్ అంటారని ఓ యూజ ర్ తెలిపాడు. సెల్ఫ్ డ్రైవింగ్ కారుని మైనస్ జీరో అనే అంకుర సంస్థ విడుదల చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ డ్రైవర్ లేని వాహనం బెంగళూరు రోడ్లపై రెండుసార్లు కనిపించిందని అక్కడి స్థానికులు తెలిపారు. టెస్టింగ్ చేసేందుకే ఇలా రోడ్లపై కారు తిరుగుతున్నట్లు తెలుస్తోంది. మరో విషయం ఏంటంటే ఇండియాలో మొట్టమొదటి స్వయం ప్రతిపత్తి గల వాహనం కూడా ఇదే. అలాగే ఈ జీప్యాకు స్టీరింగ్ కూడా ఉండదు. ఎక్కువ రిజల్యూషన్‌తో ట్రాఫిక్‌లో కూడా ఇది నడుస్తోంది. టెస్టింగ్ చేసేందుకే ఇలా రోడ్లపై కారు తిరుగుతున్నట్లు తెలుస్తోంది. డ్రైవర్ లేని ఈ కారులో 6 కెమెరాలు పెట్టారు. వీటి సహాయంతో ఈ వాహనం పరిస్థితులను అంచనా వేస్తుంది. ఒకవేళ ప్రమాదం అని తెలిస్తే వెంటనే ఆగుతుంది. ట్రాఫిక్ సమస్యను, రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ఈ వాహనాన్ని తీసుకొచ్చినట్లు మైనస్ జీరో సంస్థ వెల్లడించింది.

## పోలవరం నిధులను కేంద్రం అమోదించాల్సి ఉంది

- లోక్ సభలో కేంద్ర మంత్రి జవాబు



ఢిల్లీ: పోలవరం ప్రాజెక్టు నిధుల విడుదలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలు కేంద్రం అమోదించాకే నిధుల విడుదల ఉంటుందని మచిలీపట్నం వైకాపా ఎంపీ వి.బాలశౌరి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి బిశ్వేశ్వర్ టుడు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. "పోలవరం పనుల తీరుకు అనుగుణంగానే నిధులు విడుదల ఉంటుంది. ఈ ఏడాది జూన్ 5న రాష్ట్రం తాజా ప్రతిపాదన సమర్పించింది. 41.15 మీటర్ల మేరకు నీటి నిల్వకు ప్రతిపాదన సమర్పించింది. రూ.17,144 కోట్లతో రాష్ట్రం సవరించిన ప్రతిపాదన ఇచ్చింది. రాష్ట్రం పంపిన తాజా ప్రతిపాదనను కేంద్రం ఆమోదించాల్సి ఉంది" అని బిశ్వేశ్వర టుడు వెల్లడించారు.

# జమిలి ఎన్నికలు కష్టమే

## -స్పష్టం చేసిన కేంద్రం



ఢిల్లీ: జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గత కొద్ది కాలంగా జమిలి ఎన్నికలపై దేశ వ్యాప్తంగా రకరకాలైన చర్చలు, ఊహాగానాలు నడుస్తున్నాయి. వీటికి తెరదించుతూ పార్లమెంట్ వేదికగా కేంద్రం స్పష్టమైన ప్రకటన చేసింది. జమిలి ఎన్నికలు ప్రస్తుత పరిస్థితుల్లో నిర్వహిం చడం కష్టమని తేల్చిచెప్పేసింది. జమిలి ఎన్నికలపై రాజ్యసభలో ఎంపీలు అడిగిన ప్రశ్నకు గురువారం రాతపూర్వక సమాధానంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వివరాలు వెల్లడించారు. ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ అంత సులభం కాదు. ఒకేసారి ఎన్నికల నిర్వహణ వల్ల అనేక లాభాలు ఉన్నప్పటికీ అందుకు అనేక కీలక అవరోధాలు, అడ్డంకులు కూడా ఉన్నాయి. కనీసం ఐదు కీలక రాజ్యాంగ సవరణలు అవసరం. అన్ని రాజకీయ పార్టీలు, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో ఏకాభిప్రాయం సాధించాలి. పెద్ద ఎత్తున ఈవీఎంలు, వీవీపాట్స్ మిషన్స్ అవసరం. అందుకు వేల కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. ఈవీఎం లు, వీవీపాట్స్ 15 సంవత్సరాలకంటే ఎక్కువ పనిచేయవు. ప్రతి 15 ఏళ్లకు ఒకసారి అంత పెద్దఎత్తున డబ్బు ఖర్చు చేయాలి. ఒకేసారి ఎన్నికల నిర్వహణకు భారీగా పోలింగ్ సిబ్బంది, భద్రతా బలగాలు అవసరం. ఒకేసారి ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే కేంద్ర సిబ్బంది, న్యాయ శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలన చేసింది.

కేంద్ర ఎన్నికల సంఘం సహా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపులు జరిపింది. తదుపరి రోడ్ మ్యాప్ రూపకల్పనకై ప్రస్తుతం ఈ అంశం లా కమిషన్ పరిశీలనలో ఉందని మేఘ్వాల్ పేర్కొన్నారు.

## దేశ వ్యాప్తంగా తొమ్మిది రాష్ట్రాల గబ్బిలాలలో నిపా వైరస్

- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ -



ఢిల్లీ : దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో తొమ్మిది రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంత గబ్బిలాలలో నిపా వైరస్ వ్యాపించినట్లు రుజువైంది. ఇప్పటి వరకు 14 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో సర్వే పూర్త యింది. నిపా వైరస్ గుర్తించిన ప్రాంతాలతో పాటు తెలంగాణ, గుజరాత్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, చండీగఢ్‌లలో పరీక్షలు నిర్వహిం చారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో తొమ్మిది రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో గబ్బిలాలలో నిపా వైరస్ వ్యాపించినట్లు రుజువైంది. కేరళ, తమిళనాడు, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, బీహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం, మేఘా లయ, పాండిచ్చేరి కేంద్రపా లిత ప్రాంతాలలో నిపా వైరస్ యాంటీబాడీలు గబ్బిలాలలో కనిపించాయని, గ్రూప్ లీడర్, మాగ్జిమమ్ కంటైన్ మెంట్ లాబోరేటరీ శాస్త్రవేత్త డాక్టర్ ప్రజ్ఞా యాదవ్ తెలిపారు.

నిపా వైరస్ మానవులలో ప్రాణాంతక శ్వాసకోశ, మెదడు ఇన్ఫెక్షన్లకు కారణ మవుతుందని ఐసీఎంఆర్ స్పష్టం చేసింది. గబ్బిలాలు టెరోపస్ జాతి వైరస్ వాహకాలు. మహమ్మారి సంభావ్యత కలిగిన వ్యాధికారక క్రిములలో ఇది ఒకటి. నిపా కేసుల్లో మరణాలు మరింత ఆందోళన కలిగిస్తు న్నాయి. 2018-19లో కేరళలో నిపా వెలుగులోకి వచ్చిన ప్పటి నుండి నిరంతర నిఘాను పెంచింది. గతంలో అస్సాం లోని ధుబ్రీ జిల్లాలో పండ్ల గబ్బిలాలలో నిపా వైరస్ ఉన్నట్లు ఐసీఎంఆర్-ఎన్ఐవీ గుర్తించింది. పశ్చిమ బెంగాల్ లోని మయానాగురి, కూచ్‌బెహార్ ప్రాంతాలు, కేరళ లోని కోజికోడ్ జిల్లాలో వైరస్ ఉనికిని గుర్తించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వైరస్ వ్యాప్తిని తెలుసుకోవడానికి శాస్త్రవేత్తలు దేశవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తున్నారు.

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడిని పండించిన ఉపాధ్యాయ రైతు

- మియాజాకి పండు ధర కిలో రూ.2.5 నుండి 3 లక్షల వరకూ



ఒడిశా : ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడి రకం 'మియాజాకి'ని తన తోటలో పండించినట్లు ఓ రైతు పేర్కొన్నారు. ఒడిశా లోని కలహండి జిల్లాకు చెందిన ఓ రైతు..అతడు వృత్తిరిత్యా ఉపాధ్యాయుడు. విద్యార్థులకు పాఠాలు భోదించే ఈ రక్ష్యకర్ భోయి అనే రైతు.. ధరమ్‌ఘర్ సబ్‌డివిజన్‌లోని కందుల్‌గూడ గ్రామానికి చెందిన మామిడి రైతు తన వ్యవసాయ భూమిలో వివిధ జాతుల మామిడిని పండిస్తున్నాడు. రాష్ట్ర ఉద్యానవన శాఖ ద్వారా విత్తనాన్ని సేకరించిన తర్వాత అతను తన తోటలో 'మియాజాకి' రకాన్ని నాటాడు. 'మియాజాకి' రకం మామిడి నిజానికి జపనీస్ జాతి. ఈ మామిడి దాని ప్రత్యేక రుచి, ఆహార విలువ కారణంగా ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో కిలో రూ 2.5 లక్షల నుండి రూ.3 లక్షల వరకు ధర పలుకుతుంది.

నివేదికల ప్రకారం.. దాని విలక్షణమైన రుచి, వైద్య విలువ కారణంగా ఐరోపా, ఇతర అభివృద్ధి చెందిన ఖండాలలో దీనికి భారీ డిమాండ్ ఉంది. ఇది ఒక ప్రత్యేకమైన మామిడి. ఎందుకంటే, ఇందులో విటమిన్ ఎ, సి అధికంగా ఉంటాయి. ప్రత్యేకమైన రుచి కూడా ఉంటుంది. ఇది అనేక రకాలైన వ్యాధుల నుండి మనలను రక్షిస్తుంది. ఇది యాంటీఆక్సిడెంట్, డైటరీ ఫైబర్, పొటాషియం కలిగి ఉంటుందని నిపుణులు, రైతు చెప్పారు. ఇకపోతే, 'మియాజాకి' మరో పేరు 'రెడ్ సన్', బెంగాలీ 'సుర్జా డిమ్' అని కూడా అంటారు. అయితే, ఈ ప్రాంతంలో ఈ రకాలను పెంచేందుకు మరిన్ని పరిశోధనలు అవసరమని అధికారులు తెలిపారు.

# క్విట్ 'ఇండియా' అంటూ విపక్ష కూటమిపై ప్రధాని ఫైర్

- రాజస్థాన్‌లోని సికార్ లో బహిరంగ సభ
- హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ



ఢిల్లీ : నేషనల్ డెవలప్ మెంట్ ఇంక్లుజివ్ అలయన్స్ (ఇండియా) పేరిట తమకు వ్యతిరేకంగా కూటమి కట్టిన విపక్షాలపై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. నాడు మహాత్మా గాంధీ క్విట్ ఇండియా నినాదం చేశారని, ఇప్పుడు అవినీతి, రాజకీయాలను దేశం నుంచి పారదోలేం దుకు క్విట్ ఇండియా అనాల్సి వస్తోందని విమర్శించారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఏర్పాటు చేసిన ఓ భారీ సభలో మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇండియా అనే ముద్ర వేసుకుని, గతంలో యూపీఏ హయాంలో తాము చేసిన ఘన కార్యాలయాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. వారు నిజంగా భారతదేశం పట్ల శ్రద్ధ ఉన్నవారైతే, మన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని విదేశీయులను కోరతారా? అని ప్రశ్నించారు. "క్విట్ ఇండియా అన్నది మహాత్మాగాంధీ నినాదం. అవినీతిపరులు, బుజ్జగింపు రాజకీయాలు చేసే వారు, మందీమార్బలంతో రాజకీయాలు చేయాలనుకునేవారు దేశం విడిచిపోవాలంటే మేం ఇవాళ క్విట్ ఇండియా అంటున్నాం. గతంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ.... ఇండియా అంటే ఇందిరానే, ఇందిరా అంటే ఇండియానే అని ప్రచారం చేసుకున్నారు.... కానీ ప్రజలు ఆమెను ఓడించారు. ఇప్పుడీ అహంకారులు మరోసారి అలాంటి నినాదమే చేస్తున్నారు. కాంగ్రెస్ ఒక దశాదిశ లేని పార్టీ. కుంభకోణాల్లో చిక్కుకున్న కంపెనీలు ఎలా పేర్లు మార్చుకున్నాయో, కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు కూడా అలాగే కొత్త పేర్లతో వస్తున్నాయి" అంటూ మోదీ ధ్వజమెత్తారు.

## ఫిలిప్పీన్స్‌లో పడవ బోల్తా పడి 30 మందికి పైగా మృతి



మనీలా : ఫిలిప్పీన్స్‌లో మనీలాకు ఆగ్నేయంగా సముద్రంలో బలమైన గాలులతో పడవ బోల్తా పడి 30 మంది ప్రాణాలు కోల్పోయారు. గురువారం మనీలా సమీపంలో బలమైన గాలులతో బోల్తా పడిన ఓడ నుండి ప్రయాణికులను రక్షించడానికి ఎక్కువ సమయం పడుతోందని కోస్ట్‌గార్డు అధికారులు తెలిపారు. డోక్సూరి పెనుతుఫాను ఉత్తర ఫిలిప్పీన్స్‌ను తీవ్రంగా దెబ్బతీసిన తర్వాత, నిదానంగా బలహీన పడింది. కొండచరియలు విరిగిపడటం, వరదలు, నేలకూలిన చెట్లు కారణంగా కనీసం తొమ్మిది మంది మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారని విపత్తు అధికారులు తెలిపారు.

## సైబీరియాలో హెలికాప్టర్ ప్రమాదం

**ఆరుగురు మృతి, ఏడుగురికి గాయాలు**



మాస్కో: రష్యాలోని సైబీరియా ప్రాంతంలో గురువారం హెలికాప్టర్ కూలిపోవడంతో అందులో ఉన్న నలుగురు మృతి చెందగా, 10 మంది గాయపడినట్లు రష్యా అత్యవసర అధికారులు తెలిపారు. ఎంఐ-8 హెలికాప్టర్ దక్షిణ సైబీరియాలో ల్యాండ్ అవుతుండగా మంటలు చెలరేగాయి. విద్యుత్ లైన్‌కు తగిలిందని రష్యా అత్యవసర మంత్రిత్వ శాఖ తెలిపింది. హెలికాప్టర్‌లో 13 మంది ప్రయాణించారని, ఆరుగురు మరణించారని, ఏడుగురు గాయపడ్డారని బ్రాంచ్ ప్రాథమిక ప్రకటన తెలిపింది. హెలికాప్టర్ ఒక ప్రైవేట్ కంపెనీకి చెందినదని, పర్యాటకుల బృందాన్ని తీసుకువెళుతున్నట్లు ఆ దేశ పౌర విమానయాన నియంత్రణ సంస్థ రోసావియాట్సియాను ఉటంకిస్తూ రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ RIA నోవోస్టి నివేదించింది.

## నైజర్‌లో సైన్యం తిరుగుబాటు



పశ్చిమ ఆఫ్రికా దేశం నైజర్‌లోని సైన్యం తిరుగుబాటును ప్రకటించింది. అధ్యక్షుడు బజౌమ్‌ను బందీగా తీసుకున్నామని జాతీయ టెలివిజన్‌లో ప్రకటించింది. రాజ్యాంగాన్ని రద్దు చేశారు. దేశ సరిహద్దులు మూసివేశారు. నైజర్ ప్రెసిడెంట్ మొహమ్మద్ బజూమ్‌ను బుధవారం ఉదయం నుండి ప్రెసిడెన్షియల్ గార్డ్‌కు చెందిన దళాలు అదుపులోకి తీసుకున్నాయని కల్నల్ మేజర్ అమదో అబ్దమనే తెలిపారు. దేశంలో పరిపాలన, భద్రత క్షీణిస్తున్నందున అధ్యక్షుడిని దించేందుకు నిర్ణయించుకున్నామని అబ్దమనే ప్రకటించారు. సరిహద్దులను మూసివేశామని, విదేశాలు జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అయితే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడు నైజర్ అధ్యక్షుడికి అమెరికా మద్దతుగా నిలుస్తుందని అమెరికా విదేశాంగ మంత్రి అంటోనియో బ్లింకెన్ అన్నారు. నైజర్ ప్రెసిడెంట్ మొహమ్మద్ బజూమ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్య సమితి సెక్రటరీ-జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ .. అధ్యక్షుడు బజౌమ్‌తో ఫోన్‌లో మాట్లాడి మద్దతు తెలిపారు. నైజర్‌కు రెండు పొరుగు దేశాలైన మాలి, బుర్కినా ఫాసో కూడా ఇటీవలి సంవత్సరాలలో ఇస్లామిక్ జిహాదీలచే ప్రేరేపించబడిన తిరుగుబాట్లను చవిచూశాయి.

# మళ్లీ ప్రాణాంతక 'మెర్స్' వైరస్ కలకలం..

**- 28 ఏళ్లయువకుడిలో లక్షణాలు**



సౌదీ అరేబియా : కొవిడ్ నుంచి ప్రపంచ దేశాలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. పలు దేశాల్లో మాత్రం కొవిడ్ తరహా కేసులు ఇంకా నమోదవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో కరోనా వైరస్ కుటుంబానికి చెం దిన ప్రాణాంతక మెర్స్-కోవ్ (మిడిల్ ఈస్ట్ రెస్పి రేటరీ సిండ్రోమ్) మళ్లీ కలకలం రేపింది. అబుదాబీలో ఓ 28 ఏళ్లయువకుడిలో మెర్స్-కోవ్ వైరస్ వెలుగు చూసింది. దీన్ని ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కూడా నిర్ధరించింది. అయితే, అతడు సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించి పరీక్షించగా.. ఎవ్వరికీ మెర్స్-కోవ్ వైరస్ సోకలేదని తెలిపింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అల్ ఐన్ నగరానికి చెం దిన ఓ వ్యక్తి ఇటీవల అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో అతడిని స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం పీసీఆర్ పరీక్షలు జరపగా మెర్స్-కోవ్గా నిర్ధరణర్థ అయ్యింది. అయితే.. అతడితో పాటు సన్నిహితంగా మెలిగిన 108 మందిని పరీక్షించగా.. ఎవ్వరిలోనూ వైరస్ జాడలు కనిపించలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. దీంతో ఒంటెల వంటి జంతువుల నుంచే వైరస్ సోకి ఉండవచ్చని అనుమానించారు. ఇన్ఫెక్షన్ బారిన పడిన ఈ వ్యక్తి ఒంటెలతో సమీపంగా మెలిగిన దాఖలాలు లేవని తెలుస్తోంది. మరోవైపు.. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితిపై పైనా డబ్ల్యూ హెచ్వో, యూఏఈ ఆరోగ్యశాఖ నుంచి ఎటువంటి ప్రకటనా రాలేదు. తొలిసారి 2012లో సౌదీ అరేబియాలో బయటపడింది. ఇప్పటివరకు ఈ వైరస్ బ్రిటన్, అమెరికాతో సహా 27 దేశాల్లో వెలుగు చూసింది. అత్యంత ప్రాణాంతకమైన ఈ వైరస్ సోకిన బాధితుల్లో 35శాతం మంది మరణించారు. మొత్తంగా ఇప్పటివరకు 2,605 కేసులు నమోదు కాగా.. 936 మంది మరణించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు తెలుపుతున్నాయి. సౌదీ అరేబియాలో ఈ కేసులు ఎక్కువగా బయటపడుతుంటాయి. ఇన్ఫెక్షన్కు గురైన ఒంటెల నుంచి మెర్స్-కోవ్ ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. ఈ వైరస్ సోకడం వల్ల జ్వరం, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో పాటు మరికొన్ని సమయాల్లో నిమోనియా లక్షణాలు కనిపిస్తాయి. ఈ వైరస్ సోకిన వ్యక్తుల్లో మరణాలు రేటు చాలా అధికంగా ఉంటోంది.

# లండన్‌లో రోడ్డు ప్రమాదంలో గుంటూరు విద్యార్థి మృతి

**పోలీసులు వెంబడిస్తుండగా ఢీ కొట్టిన దొంగ - భారత్‌కు మృతదేహం తరలింపునకు ఏర్పాట్లు**

లండన్: ఉన్నత శిఖరాలకు చేరాలనే ఆశతో విదేశాలకు వెళ్లిన గుంటూరు విద్యార్థిని రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు కబళించింది. గుంటూరు జిల్లా చేబ్రోలు మండల పరిధిలోని గొడవర్రు గ్రామానికి చెందిన అరాధ్యుల యజ్ఞనారాయణ, భూలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు సుధీర్‌కుమార్ తపాలాశాఖలో విధులు నిర్వహిస్తున్నారు. చిన్న కుమారుడు కిరణ్‌కుమార్(25) ఏలూరులో ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. రెండున్నరేళ్ల కిందట లండన్ వెళ్లి ఎంఎస్ పూర్తి చేశాడు. ఉద్యోగం నిమిత్తం నిపుణుల సూచన మేరకు కొన్ని కోర్సుల్లో ప్రావీణ్యం కోసం శిక్షణ తరగతులకు హాజరవుతున్నాడు. ఈ సమయంలో లండన్‌లో పోలీసులు దొంగను వెంబడిస్తున్న సమయంలో జూన్ 26న ద్విచక్ర వాహనంపై తరగతికి హాజరవడానికి వెళ్తుండగా దొంగ వేగంగా వెళ్తూ.. విద్యార్థి కిరణ్‌ను ఢీకొట్టాడు ఈ ఘటన తీవ్రగాయాలపాలైన కిరణ్‌ను పోలీసులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. నెల రోజుల పాటు వివిధ ప్రయత్నాలు చేసిన ఫలితం దక్కకపోవడంతో కుటుంబ సభ్యులు తీరని దుఃఖాని మిగిలిచింది. ప్రవాస భారతీయుల సహకారంతో కిరణ్ మృతదేహాన్ని లండన్ నుంచి స్వదేశానికి విమానంలో తరలిస్తున్నారు.



# భూగోళం అధిక వేడిమితో ఉడికిపోయే కాలం వచ్చింది

**వాతావరణ మార్పులపై ఆందోళన వ్యక్తం చేసిన ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రాస్**

**కర్బన ఉద్గారాల తగ్గింపునకు నడుం బిగించాలని పిలుపు**



న్యూయార్క్: జులై మాసంలో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సగటు ఉష్ణోగ్రతలు చూస్తే ఈ భూగోళం అధిక వేడిమితో ఉడికిపోయే కాలం వచ్చినట్టు అనిపిస్తోందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి అంటోనియో గుటెర్రాస్ అన్నారు. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు బాగా పెరిగాయి. భారత్‌లో ఈ వేసవిలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దేశంలోని చాలా ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ కు పైన నమోదవడం తెలిసిందే. అటు, శీతల ప్రాంతాలుగా పేరుగాంచిన యూరప్ దేశాలు ఎండవేడిమితో అల్లాడిపోతున్నాయి. అమెరికా, కెనడా దేశాల్లోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. కార్చిచ్చులు సైతం ఏర్పడి తీవ్ర నష్టం కలుగుజేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆంటోనియో గుటెర్రాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వాతావరణ మార్పులపై ఎంత వేగంగా స్పందించి చర్యలు తీసుకుంటే అంత మంచిదని అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది ఉత్తరార్ధగోళంలో వేడిమి విపరీతంగా పెరిగిపోయిందని, తద్వారా ఈ వేసవి ప్రజల పట్ల భయానకంగా మారిందని గుటెర్రాస్ వివరించారు. వాతావరణం మారిపోతోంది. రాబోయే రోజులు భయానకంగా ఉండనున్నాయి.

ఇది ప్రారంభం మాత్రమే. భూమండలం వేడెక్కడం ముగిసింది... ఇప్పుడు ఆ వేడితో భూమండలం ఉడికిపోవడం మొదలైంది. ఈ గణనీయమైన మార్పు ఎంతో ఆశ్చర్యం కలిగిస్తోంది. అంచనాలు, పదేపదే చేసిన హెచ్చరికలు ఏవీ ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఇకనైనా మరోసారి శిలాజ ఇంధనాల వినియోగం కట్టడిపై దృష్టి సారిద్దాం. ఈ గాలి పీల్చడానికి ఏమైనా అనుకూలంగా ఉందా? ఈ వేడిమిని మనం భరించగలమా? వాతావరణ మార్పులను పట్టించుకోకుండా, తీవ్రస్థాయిలో శిలాజ ఇంధన వినియోగం జరుగుతోందనడానికి ఆ రంగం లాభాలే నిదర్శనం. ఈ తరహా విధానాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ప్రపంచ నేతలు ఇప్పటికైనా ముందుకు కదిలి వాతావరణ మార్పులపై చొరవ తీసుకోవాలి. ఎంతమాత్రం ఉపేక్షించడానికి, సాకులు చెప్పడానికి ఇది సమయం కాదు. లేకపోతే, ఇంకెవరో ముందుకు వస్తారని ఎదురుచూస్తూ కాలం గడిపేందుకు ఇది అంతకన్నా తరుణం కాదు" అని స్పష్టం చేశారు. అంతేకాదు, 2040 నాటికి కర్బన ఉద్గారాల తటస్థతను సాధించాలన్న తీర్మానానికి అభివృద్ధి చెందిన దేశాలు కట్టుబడి ఉండాలని గుటెర్రాస్ పిలుపునిచ్చారు. ఇదే లక్ష్యాన్ని వర్ధమాన దేశాలు 2050 నాటికి నెరవేర్చేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

SALE

# పేదల వైద్యవిద్యకు ఎసరు సీట్లు అమ్మకానికి పెట్టిన జగన్ సర్కారు

## నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు జగన్ మార్కు మోసం

**పేద విద్యార్థుల వైద్య విద్య కోసమే కొత్త మెడికల్ కాలేజీలు అంటూ బిల్డప్ ఇచ్చిన జగన్**

**50% సీట్లకు డొనేషన్ తరహా ఫీజులు**

**సీట్ల దగ్గరకు వచ్చేసరికి ఒక్కో సీటు రూ. 20 లక్షలకు అమ్మకం**



- తాజాగా బి, సి కేటగిరీల సృష్టి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఎంతో న
- సగానికి తగ్గిపోనున్న రిజర్వుడు సీట్లు
- బి-కేటగిరీ ఫీజు ఏడాదికి రూ. 12 లక్షలు
- సి-కేటగిరీ ఫీజు రూ. 20 లక్షలు

